

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

సోమవారం 16 మార్చి 2026 | 12 పేజీలు


# కృత్రిమ కొరత సృష్టిస్తున్న వ్యాపారులు

## - కాగుతున్న నూనెల ధరలు - అధికారుల తనిఖీలు శూన్యం



**సూర్య, హుజురాబాద్**

నిత్య జీవితంలో ప్రజలకు ఉపయోగపడే నిత్యవసర సరుకులను యుద్ధం పేరుతో కృత్రిమంగా కొరత సృష్టించి వినియోగదారులను దోచుకోవడానికి వ్యాపారులు ప్రయత్నిస్తున్నారు. గత 15 రోజులకు పైగా ఇరాన్, ఇజ్రాయిల్ మధ్య యుద్ధం జరుగుతుండడంతో నూనెలకు కొరత ఉండే అవకాశం ఉంటుందన్న వార్తలు ప్రసారమవుతున్న నేపథ్యంలో వ్యాపారస్తులు ఇదే అదనుగా భావించి మంచి నూనె ధరలను అమాంతం పెంచడంతో ప్రజలకు నూనె ధరలు కాగుతున్నాయి. ఇప్పటి వరకు కేంద్ర ప్రభుత్వం నూనె సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేవని చెబుతున్నప్పటికి మంచి నూనె విక్రయించే వ్యాపారస్తులు మాత్రం కృత్రిమ కొరత సృష్టించి మంచి నూనెలు, పామ్ ఆయిల్, బ్రాండెడ్ ఆయిల్ ధరలను పెంచుతున్నారు. గతంలో పామాయిల్ 145 రూపాయలు ఉండగా ప్రస్తుతం 170 కి పెరిగింది. మంచి నూనె ఫ్రీడమ్ గోల్డ్, రబ్ తదితర కంపెనీల ధరలు 142 ఉండగా ప్రస్తుతం 180 వరకు పెరిగింది. ఈరోజు ఉన్న ధర రేపు ఉండడం లేదు. ప్రజలు సైతం యుద్ధం జరుగుతుండడంతో ధరలు పెరుగుతాయన్న భావంతో నూనె ప్యాకెట్లను ఎక్కువగా కొనుగోలు చేయడానికి షాపుల వద్దకు వెళ్తున్నారు. ఇది అదునుగా వ్యాపారస్తులు కృత్రిమ కొరత సృష్టించి ధరలను పెంచుతున్నారు. ప్రతి హోల్ సేల్ వ్యాపారి వద్ద మూడు నెలలకు సరిపడా స్టాక్ ఉంటుంది. అలాంటప్పుడు గత 15 రోజులుగా యుద్ధం జరుగుతుంటే స్టాక్ ఎందుకు అయిపోతుంది...? ధరలు ఎలా పెరుగుతాయని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

### - అధికారుల పర్యవేక్షణ కరువు....

వ్యాపారస్తులు తమ లాభాల కోసం కృత్రిమ కొరత సృష్టిస్తు అధిక ధరలకు వస్తువులు అమ్ముతుండడంతో తనిఖీలు చేయవలసిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు ఉండడంతో వారు ధరలను పెంచుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు హోల్ సేల్ షాపులను, రిటైల్ షాపులను తనిఖీలు చేసి ధరలను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.



“ఆపరేషన్ క్రాక్‌డౌన్”లో

# భారీ సైబర్ ముఠా గుట్టురట్టు

## - ప్రధాన సూత్రధారితో సహా 12 మంది అరెస్ట్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

జిల్లాలో పెరుగుతున్న సైబర్ నేరాలను అరికట్టేందుకు కరీంనగర్ పోలీసులు చేపట్టిన “ఆపరేషన్ క్రాక్‌డౌన్”లో భాగంగా భారీ సైబర్ క్రైమ్ ముఠాను పోలీసులు పట్టుకున్నారు. మ్యూల్ బ్యాంక్ ఖాతాలను సృష్టించి సైబర్ మోసాలకు ఉపయోగిస్తున్న ప్రధాన సూత్రధారితో సహా 12 మందిని అరెస్ట్ చేసినట్లు పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం తెలిపారు.కరీంనగర్ టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసు దర్యాప్తులో ఈ ముఠా కార్యకలాపాలు వెలుగులోకి వచ్చాయి. నిందితులు అమాయకుల పేర్లతో లేదా స్వయంగా బ్యాంకుల్లో సేవింగ్స్, కరెంట్ ఖాతాలు తెరిచి, వాటికి సంబంధించిన పాస్‌బుక్స్, ఏటీఎం కార్డులు, సిమ్ కార్డులను పైస్థాయి సైబర్ నేరగాళ్లకు విక్రయించేవారని పోలీసులు తెలిపారు. ఈ ఖాతాల ద్వారా సైబర్ మోసాల ద్వారా వచ్చిన డబ్బును లేయరింగ్ చేసి ఉపసంహరించుకునేవారని వెల్లడించారు.అరెస్టైన వారిలో ముదుగుంటి రాజేశ్వర్ రెడ్డి (22), భగత్‌నగర్, కరీంనగర్,నందగిరి సాయి వర్ధన్ (22), కిసాన్‌నగర్, కరీంనగర్,కాలిదాస్ కౌశిక్ (23), ధోబీవాడ, కరీంనగర్,ములంకుల రాజ్‌కుమార్ (23), కట్టరంపూర్, కరీంనగర్,బండి సాయి కృష్ణ (26), కన్నాపూర్, శంకరపట్నం మండలం,అడవెల్లి సాయి కార్తిక్ (23), విద్యానగర్, కరీంనగర్,మీర్ జామీ ఉద్దీన్ (22), స్వరణ్ స్ట్రీట్, కరీంనగర్,మహమ్మద్ జవాద్ ఖాన్ (23), స్వరణ్ స్ట్రీట్, కరీంనగర్,సర్దార్ దల్జీత్ సింగ్ (23), కోతిరాంపూర్, కరీంనగర్,పల్లెర్ల అజయ్ (24), వెంకట్రావుపల్లి, రామడుగు మండలం,నిర్మల్ల శివ (23), మారుతినగర్, కరీంనగర్ దిద్దీ సాయి చరణ్ (22), రుక్మాపూర్, చొప్పదండి మండలం వీరు కరీంనగర్ టూ టౌన్, వన్ టౌన్ పోలీస్ స్టేషన్లలో (మిగతా 8లో)




# రైతు సమ్మిరెడ్డి దీక్షకు అనూహ్య స్పందన

## - రైతు సమస్యలపై నేతలను ఏకం చేసిన నిరవధిక దీక్ష

## - రైతును విస్మరించడం తగదు... అఖిలపక్ష నేతలు 8లో

**సూర్య, హుజురాబాద్**



# నూతన పాలకవర్గం....సమస్యలు యాదాతదం....!

- కనీసం చర్చకు రాని ప్రధాన సమస్యలు
- నేటితో కొత్త పురపాలనకు నెల రోజులు పూర్తి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



మున్సిపల్ పాలకవర్గాలు బాధ్యతలు చేపట్టి నేటితో నెల రోజులు పూర్తయ్యాయి. నెల రోజుల్లో సాధించిన ప్రగతి మాట అటుంచితే ప్రధాన సమస్యలు పరిష్కారం దేవుడెరుగు కనీసం చర్చకు రాలేదు. పురపాలికల్లో నూతన పాలకవర్గాలు కొలువుధీరి సమస్యల (మిగతా 8లో)



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

జగిత్యాల

సోమవారం 16 మార్చి 2026



# పట్టణ స్వచ్ఛత కోసం శ్రమిస్తున్న కార్మికులు

**- మున్సిపల్ చైర్మెన్ కట్కం రవీందర్**

**సూర్య,రాయికల్**

పారిశుద్ధ్య కార్మికులు పట్టణ స్వచ్ఛత కోసం నిరంతరం శ్రమిస్తున్నారని మున్సిపల్ చైర్మెన్ కట్కం రవీందర్ అన్నారు.తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన 'ప్రజాపాలన–ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఆదివారం రాయికల్ పట్టణంలో గాంధీ చౌక్ ప్రాంతంలో రోడ్లు శుభ్రపరచి ప్లాస్టిక్ నివారణ పై అవగాహన కల్పించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో పారిశుద్ధ్య కార్మికులకు వ్యక్తిగత రక్షణ పరికరాలు పంపిణీ చేసి,ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో షుగర్, బీపీ పరీక్షలు నిర్వహించి



మందులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తున్న పారిశుద్ధ్య సిబ్బందికి ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని వినియోగం చేసుకోవాలని అన్నారు.పారిశుద్ధ్య కార్మికులు పట్టణ స్వచ్ఛత కోసం నిరంతరం శ్రమిస్తున్నారని, వారి ఆరోగ్యం,భద్రతకు ప్రాధాన్యత ఇవ్వడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. పని ప్రదేశంలో పారిశుద్ధ్య కార్మికులకు భౌతిక గాయాలు, ఇన్ఫెక్షన్ల బారిన పడకుండా అందించిన "వ్యక్తిగత రక్షణ పరికరాలు" భద్రత కల్పిస్తాయని వాటిని వినియోగించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కీర్తి నాగ రాజు,వైస్ చైర్మన్ తురగ సౌజన్య,కౌన్సిలర్ పురె శ్రీధర్,రాకేష్,వైద్యులు డాక్టర్ అనిల్,మేనేజర్ వెంకటి,నాయకులు తురగ శ్రీధర్,మచ్చ శేఖర్, తోపారపు సురేష్,వేముల రాము, వార్డు అధికారులు ప్రత్యూష, వైద్య సిబ్బంది సంతోష్,రమ, వరలక్ష్మి, మెప్మా సిబ్బంది,పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# సెక్యులరిజం ముసుగులో హిందుత్వాన్ని కించపరచడం కాంగ్రెస్‌కు ఫ్యాషన్

**- బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్**

**సూర్య జగిత్యాల**

సెక్యూలరిజం ముసుగులో హిందూ ధర్మాన్ని, హిందూ దేవి దేవతలను విమర్శించడం కాంగ్రెస్ నాయకులకు ఫ్యాషన్ అయిందని హిందుత్వాన్ని ఎవరు విమర్శించిన నాలుక చీరేస్తామని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ హెచ్చరించారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పీసీసీ ఎస్సి సెల్ అధ్యక్షుడిగా మానకొండూర్ ఎమ్మెల్యే వేదమంత్రోచ్చరణల మధ్య ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా బ్రాహ్మణులు చదివిన వేద మంత్రాలు పరుష పదాలు అన్నట్లు ఉన్నాయని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ చేసిన వ్యాఖ్యలు కోట్లాది హిందువుల మనోభావాలు దెబ్బతీశాయని పక్కనే ఉన్న కాంగ్రెస్ నాయకులు సామెల్ వ్యాఖ్యలను ఖండించకపోవడం దుర్మార్గమైన చర్య అని అన్నారు.తుంగతుర్తి ఎమ్మెల్యేను కాంగ్రెస్ నుండి వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. హిందువుల ఓట్లతో గెలిచి హిందువుల మనోభాలను కించపరచిన ఎమ్మెల్యే భేషరతుగా క్షమాపణలు చెప్పాలన్నారు.ఇటీవల



హైదరాబాదులో జరిగిన పీసీసీ కార్యవర్గ సమావేశంలో ముఖ్యమంత్రి హిందూమతంలో పెండ్లి కానోల్లకు ఒక దేవుడు మందు తాగే వాళ్లకు ఎల్లమ్మ, పోచమ్మ రెండు పెళ్లిళ్లు చేసుకుంటు నోళ్లకు మరో దేవుడు కల్లు,కోడి తినేటోల్లకు ఇంకో దేవుడు అంటూ కోట్లాది హిందువుల మనోభావాలను దెబ్బతీసే విధంగా మాట్లాడి కాంగ్రెస్ అంటేనే ముస్లింల పార్టీ అని నిరూపించుకున్నారని ఎద్దేవా చేశారు. హిందువుల ఆహారపు అలవాట్ల గురించి మాట్లాడిన ముఖ్యమంత్రి గొడ్డు మాంసం, పంది మాంసం తినే వారి గురించి ఎందుకు మాట్లాడలేదని అన్నారు. హిందూ సంప్రదాయ పెళ్లిల్ల గురించి మాట్లాడిన ముఖ్యమంత్రి చార్‌ఔరత్ చాలిస్ బచ్చే అనే వాళ్ల గురించి, స్వేచ్ఛ పేరుతో విచ్చలవిడి శృంగారాన్ని ప్రోత్సహించి కాంట్రాక్టు వివాహాలు చేసుకునే మతాల గురించి ఎందుకు మాట్లాడలేదని సెక్యులరిజం అంటే ఇదేనా అని ప్రశ్నించారు. గతంలో పార్లమెంట్ సాక్షిగా కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీ హిందూ దేవి దేవతలు హింసవాదులని అందుకే త్రిశూలం, శంకు,చక్రం, ఖడ్గం లాంటి ఆయుధాలు కలిగి ఉన్నారని చేసిన వ్యాఖ్యలు దేశ ప్రజలు మరచిపోకముందే ఎమ్మెల్యే మందుల సామెల్ చేసిన వ్యాఖ్యలు కేవలం ఓటు బ్యాంకు కోసమేనని అన్నారు. గత ముఖ్యమంత్రి హిందూ గాల్లు, బొందుగాల్లు అన్నందుకు హిందువులు బొంద పెట్టారని హిందువులు సౌమ్యులు అమాయకులు అని ఏది మాట్లాడిన చెల్లుతుందన్న ధోరణిలో కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతున్నారని రానున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని హిందువులు పాతాలంలోకి పాతిపెట్టి సనాతన ధర్మాన్ని కాపాడుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు అనుమల్ల కృష్ణహరి, లీగల్ సెల్ జిల్లా కన్వీనర్ బెజ్జారపు ప్రవీణ్ కుమార్, జున్ను రాజేందర్ పాల్గొన్నారు.

## వైద్యం ఖర్చుల కోసం సాయం అందజేత

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



కరీంనగర్ లోని డాక్టర్ బి ఆర్ అంబెడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ రీజనల్ కోఆర్డినేటర్ సెంటర్‌లో ఆఫీసు అసిస్టెంట్ పని చేస్తున్న రాజు తల్లి అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరి చికిత్స పొందుతుండగా, ఆమెకు మెరుగైన వైద్యం కోసం సాయం అందించాలని సోషల్ మీడియా వేదికగా అభ్యర్థించారు. దీంతో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ రీజినల్ కోఆర్డినేటర్ పరిధిలోని పలువురు విద్యార్థులు తలో కొంత అందించారు. దీంతో సమకూరిన నగదును ఆదివారం నాడు కరీంనగర్ కోఆర్డినేటర్ కార్యాలయంలో కోఆర్డినేటర్ సత్య ప్రకాష్ చేతుల మీదుగా రాజుకు అందించారు. ఈ సందర్భంగా సత్య ప్రకాష్ పూర్వ విద్యార్థులు చాటుకున్న ఔదార్యాన్ని అభినందించి కృతజ్ఞతలు తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఫ్యాకల్టీలు కొమురయ్య, సత్యనారాయణ, రాములు తోపాటు కాలేజీ పూర్వ, ప్రస్తుత విద్యార్థులు తాజోద్దీన్, లక్ష్మణ్, శ్రీకాంత్, అభినవ్, అలేఖ్య, మమత, గౌతమి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజు తల్లి త్వరగా కోలుకోవాలని విద్యార్థులు ఆకాంక్షించారు.

## సాగునీటి కొరతతో ఇబ్బందులు...

**- ఎమ్మెల్యేకు వినతి**

**సూర్య కొడిమ్యాల**



మండలంలోని రామ్ సాగర్, డబ్బు తిమ్మాయపల్లి, శనివారం పేట గ్రామాల రైతులు సాగునీరు సరిపోక ఇబ్బందులు పడుతున్నామని ఆదివారం స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ, సాగునీటి కొరత కారణంగా పంటలు తీవ్రంగా నష్టపోతున్నాయని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. దీనిపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి సమస్యను త్వరితగతిన పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామ్ సాగర్ సర్పంచ్ నీలగిరి గంగారావు, నాయకులు ఏలేటి కమలాకర్ రెడ్డి, సురకంటి ముత్యం రెడ్డి, డబ్బు జగన్మోహన్ రెడ్డి, అరే మధు తదితరులు పాల్గొన్నారు.

## మోతే ఏకలవ్య ఎరుకల సంఘం ఎన్నికలు ఏకగ్రీవం

**సూర్య జగిత్యాల అర్బన్**



మోతే ఏకలవ్య ఎరుకల సంఘం ఎన్నికలు ఏకగ్రీవమయ్యాయి. ఆదివారం నిర్వహించిన ఈ ఎన్నికలలో అధ్యక్షులుగా దాసరి పోచయ్య (ఎల్ ఐ సి), ప్రధాన కార్యదర్శిగా మొగిలి గంగాధర్‌ను ఎన్నుకున్నారు. ఉపాధ్యక్ష పదవికి ఎన్నికలు నిర్వహించగా ఓటింగ్‌లో శ్రీరామ్ రాజయ్యను ఉపాధ్యక్షులుగా ఎన్నుకున్నారు. సహాయ కార్యదర్శిగా తెనుగు ఎల్లయ్య, కోశాధికారిగా లోకిని చంద్రమౌళి, సహాయ కోశాదిరిగా దాసరి మీనయ్య, గౌరవ అధ్యక్షులుగా శ్రీరామ్ భగవంతం, సుంతన్ పోచయ్య, కార్యవర్గ సభ్యులుగా లక్ష్మికాంతం,వెంకటేశ్,ఎల్లయ్య(పోస్ట్), కిషన్, శ్రీనివాస్,చిన్నారాజం, రాజేశం, ఎల్లయ్య (పోచయ్య)లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అనంతరం సభ్యులు నూతన బాధ్యులకు శుభాకాంక్షలు తెలిపి శాలువలతో సన్మానించి సత్కరించారు.

## పారిశుద్ధ్య కార్మికులను సన్మానించిన సర్పంచ్

**సూర్య సారంగాపూర్**



సారంగాపూర్ మండలం పెంబట్ల గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్‌లో భాగంగా ఆదివారం గ్రామంలో పారిశుధ్య కార్మికులగా పనిచేస్తున్న సిబ్బందిని గ్రామ సర్పంచ్ కోలపాక రాధరాజులు శాలువ కప్పి సన్మానించారు. కార్మికుల సంక్షేమం, గ్రామ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు తెలిపారు. అనంతరం సర్పంచ్ రాధరాజు మాట్లాడుతూ గ్రామం శుభ్రంగా, ఆరోగ్యంగా ఉండటంలో పారిశుద్ధ్య కార్మికుల శ్రమ వెలకట్టలేనిదని కొనియాడుతూ, మేము కోరుకున్న ఆదర్శ గ్రామపంచాయతీ దిశగా అడుగులు వేయడంలో కార్మికులది కీలకపాత్ర అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులకు హెల్త్ చెకప్ నిర్వహించారు. గ్రామంలో ప్రతి ఇల్లు, ప్రతి వీధి అద్దంల మేరవాలని సర్పంచ్ ఆకాంక్ష అని, పరిశుభ్రత అనేది కేవలం కార్మికుల బాధ్యత మాత్రమే కాదు, ప్రతి గ్రామస్తుడి బాధ్యత అని, ప్రతి ఒక్కరూ ఇందులో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. 99 రోజుల ప్రణాళికలో భాగంగా అభివృద్ధి పనులను వేగవంతం చేస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మైదం ప్రభాకర్, పంచాయతీ కార్యదర్శి తిరుపతి, వార్డు సభ్యులు తోట లక్ష్మణ్, ముద్దం చిరంజీవి, బొడ్డుపల్లి రాజేష్, తోట మల్లయ్య, దొంగ జ్యోతిరాజేందర్ రెడ్డి, తేలు విజయలింగారెడ్డి, ఏఎన్ఎం జి.నిర్మల,పంచాయతీ సిబ్బంది, మాజీ ప్రజా ప్రతినిధులు, అంగన్వాడీలు, ఆశ వర్కర్లు, కార్ బార్ పాల్గొన్నారు.

## నూతన విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ప్రారంభం

**సూర్య మెట్‌పల్లి రూరల్**



మండలంలోని జగ్గాసాగర్ గ్రామంలో ఆదివారం నూతన ట్రాన్స్ ఫార్మర్ ను ప్రారంభించిన సర్పంచ్ పుల్ల సాయి గౌడ్ జగన్ అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామంలో గల వడ్డెర కాలనీలోలో వోల్టేజ్ సమస్య ఉన్నందున విద్యుత్ అధికారులకు దృష్టికి తీసుకెళ్లగా వారు వెంటనే స్పందించి నూతన ట్రాన్స్‌ఫార్మర్ను మంజూరు చేయడం జరిగింది.విద్యుత్ ట్రాన్స్ఫర్మార్‌ను బిగించడంచాలా సంతోష కరమని దీని వల్ల కాలనీలో లో హోల్టేజ్ సమస్య తీరిపోతుంది అని కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమములో ADE రవీందర్, AE రమేష్, వార్డ్ మెంబర్ లాక్మ కవిత, విధ్యుత్ సిబ్బంది చంద్ర శేకర్, లక్ష్మణ్, రాజు, కాలనీ వాసులు అశోకు, బక్కన్న, వసంత, పుష్ప, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

## రాజన్నసిరిసిల్ల



## విద్య, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషి

**- చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**సూర్య బోయినపల్లి**



తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర శాఖ సూచన మేరకు చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యంను తపస్ సిరిసిల్ల జిల్లా శాఖ పక్షాన కలిసి పిఆర్‌సి రిపోర్టును వెంటనే తెప్పించి ఉద్యోగ ఉపాధ్యాయులకు వేతన సవరణ చేయాలని పెండింగ్లో ఉన్న ఐదు డిఏలను వెంటనే ప్రకటించాలని మరియు ఉద్యోగ ఉపాధ్యాయులకు పెన్షన్లకు తీవ్ర జాప్యం జరుగుతున్న పెండింగ్ బిల్లు వెంటనే చెల్లించాలని సిపిఎస్‌ను రద్దుచేసి ఓపిఎస్‌ను అమలుపరచాలని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. జిల్లా శాఖ పక్షాన తపస్ డైరీని అందించి చిరు సత్కారం చేయడం జరిగింది. విద్య ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ప్రభుత్వం కూడా ఆ దిశగా ప్రయత్నం చేస్తుందని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గసికంటే శ్రీనివాస్ జిల్లా ప్రధాన కార్యదర్శి లెంకల జయ కృష్ణారెడ్డి, అరసనపెల్లి శ్రీనివాస్, రామస్వామి, శ్రీనివాస్ రెడ్డి, ప్రవీణ్, తిరుపతి, నరేష్, తిరుపతి, పురుషోత్తం,సాయికుమార్,జీవన సాయి పాల్గొన్నారు.

## రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలికి శుభాకాంక్షలు తెలిపిన కాముని వనిత

**సూర్య రాజన్న సిరిసిల్ల**



తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ నూతన అధ్యక్షురాలిగా బాధ్యతలు స్వీకరించిన ఎర్రబెల్లి స్వర్ణను రాజన్న సిరిసిల్ల జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాముని వనిత నలినీకాంత్ ఆదివారం గాంధీ భవన్‌లో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వనిత మాట్లాడుతూ, వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా, వరంగల్ మేయర్‌గా గతంలో అద్భుతమైన సేవలు అందించిన సీనియర్ నేత ఎర్రబెల్లి స్వర్ణకు రాష్ట్ర స్థాయి పదవి దక్కడం శుభపరిణామమని కొనియాడారు. ఆమె నాయకత్వంలో రాష్ట్రవ్యాప్తంగా మహిళా కాంగ్రెస్ విభాగం సరికొత్త ఉత్తేజంతో ముందుకు సాగుతుందని, రాబోయే రోజుల్లో మహిళల పక్షాన పోరాటాలు మరింత ఉధృతం అవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.నూతన అధ్యక్షురాలి దిశానిర్దేశంలో రాజన్న సిరిసిల్ల జిల్లా మహిళా కాంగ్రెస్‌ను రాష్ట్రంలోనే నంబర్ వన్ స్థానంలో నిలిపేలా పక్కా కార్యాచరణతో ముందుకు సాగుతామని వనిత ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఇదే క్రమంలో ఇప్పటివరకు రాష్ట్ర అధ్యక్షురాలిగా సేవలందించిన మొగిలి సునీత రావు కృషిని ఆమె కొనియాడారు. సునీత రావు అందించిన ప్రోత్సాహం, చొరవ అభినందనీయమని, భవిష్యత్తులో ఆమె మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించాలని ఆకాంక్షించారు. పార్టీలో సీనియారిటీకి, కష్టపడే తత్వానికి గుర్తింపు లభిస్తుందనే నమ్మకాన్ని తాజా నియామకం పెంచిందని, రాష్ట్ర అధ్యక్షురాలి ఆదేశాల మేరకు జిల్లాలో పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామని వనిత నలినీకాంత్ వెల్లడించారు.

## సెస్ కార్మికుల దీక్షకు సంఘీభావం తెలిపిన వారికి కృతజ్ఞతలు

**సూర్య సిరిసిల్ల టౌన్**



కార్మికుల సమస్యల పరిష్కారం కోసం జిల్లాలోని అసిస్టెంట్ హెల్పర్లు రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో చేపట్టిన 72 గంటల దీక్షకు మద్దతు తెలిపిన వారికి రాజన్న సిరిసిల్ల జిల్లా సిఐటియు టిజియుఈఈయు కమిటీ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా చాలీచాలని వేతనాలతో ప్రాణాలను పణంగాపెట్టి సెస్‌లో విధులు నిర్వహించడం జరిగిందన్నారు. పెరిగిన నిత్యవసర వస్తువుల దృష్ట్యా కుటుంబ పోషణ భారంగా మారిందని తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ జిల్లా కేంద్రంలో 72 గంటల విధుల బహిష్కరణ చేపట్టడం జరిగిందన్నారు. విధుల బహిష్కరణకు స్పందించిన యజమాన్యం అసిస్టెంట్ హెల్పర్ల పది డిమాండ్లకుగాను 6 డిమాండ్లు పరిష్కరిస్తానని ఎంఓయు అగ్రిమెంట్ చేసి మిగతా నాలుగు సమస్యలు త్వరలోనే పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఇట్టి దీక్షకు సంఘీభావం తెలిపిన ఎన్‌పిడీసీఎల్ కరీంనగర్,జగిత్యాల జిల్లా అధ్యక్ష, కార్యదర్శులకు, ఎస్పీడీసీఎల్ సిద్దిపేట జిల్లా అధ్యక్ష, కార్యదర్శులకు,రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ఆర్ఎంపి పౌల్ట్రీ ఫామ్ అసోసియేషన్ సర్పంచ్లకు, సెస్ గ్రామ ప్రతినిధులకు,ఐద్వా జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులకు,జిల్లా ఎల్ఐసి అసోసియేషన్‌కు, ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు, గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు,సిఐటియు ఇతర సంఘాల నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కర్నాల అనిల్ కుమార్, నర్రా శ్రీనివాస్ రెడ్డి, ఎర్ర మల్లేశం, టీ.అనిల్ కుమార్, ఎర్ర శ్రీనివాస్,పిట్టల మల్లేష్,కిషన్,దోర్నాల అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య సిబ్బందికి ఆరోగ్య పరిక్షలు - సన్మానం

**- సర్పంచ్ బొంగోని అశోక్ గౌడ్**

**సూర్య బోయినపల్లి**



ప్రజాపాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా 99 రోజుల ఆక్షన్ ప్లాన్ షెడ్యుల్ ప్రకారం వనపల్లి మండలం స్తంభంపల్లి సర్పంచ్ పాలకవర్గం ఆధ్వర్యంలో గ్రామపంచాయతి పారిశుద్ధ్య సిబ్బందికి ఆరోగ్య పరిక్షలు చేపించి యునిఫామ్, పండ్లు ఫలాలు సానిటేషన్ సామాగ్రి అందించి ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొంగాని అశోక్ గౌడ్, ఉప సర్పంచ్ చంద్రగిరి అశోక్, వార్డు సభ్యులు చంద్రగిరి వెంకటేష్, బొంగాని శ్రావణ్ కుమార్, అక్కనపల్లి మధుకర్, వివిధ సంఘాల నాయకులు చిలుముల రమేష్, గంగాధర వెంకటరమణ, ఎర్ర గంగయ్య, కొట్టేపల్లి అనిల్, మహిళా సంఘాల కో ఆర్డినేటర్, ఆశ,అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పారిశుద్ధ కార్మికుల హక్కులకై... చలో హైదరాబాద్ విజయవంతం చేయాలి

**సూర్య గంభీరావుపేట**

గ్రామపంచాయతీ కార్మికుల హక్కులకై ఈనెల 17న చలో హైదరాబాద్‌ను విజయవంతం చేయాలని గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు అంజగౌడ్ కోరారు. పెండింగ్ వేతనాలు చెల్లించాలని, ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం వేతనాలు చెల్లించాలని, మండలంలోని అన్ని గ్రామాల గ్రామపంచాయతీ పారిశుద్ధ కార్మికులు చలో హైదరాబాద్‌కు పెద్ద మొత్తంలో తరలిరావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు బకరిగేల బిక్షపతి, సకులవ్వ,ఎల్లవ్వ, రాములు, బూదయ్య, నర్సింలు రాజనర్సు, దేవయ్య తదితరులు ఉన్నారు.



## సొంతింటి స్వప్నం... సాకారమైన శుభతరుణం...

**- లబ్ధిదారులకు కొత్త బట్టలతో 'విప్' ఆశీస్సులు**

**సూర్య, వేములవాడ**



వేములవాడ రూరల్ మండలం బొల్లారం, బాలరాజుపల్లి గ్రామాల్లో ఆదివారం ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ లబ్ధిదారులకు నూతన వస్త్రాలు అందజేసి, శుభాకాంక్షలు తెలిపారు. సొంతింటి కల నెరవేరడంతో లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఆర్టీసీ కార్మికులను మోసం చేసిన కాంగ్రెస్

**సూర్య సిరిసిల్ల టౌన్**




ఎన్నికల సమయంలో ఆర్టీసీ కార్మికులకు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీలను గాలికి వదిలేశారని కంచర్ల రవి గౌడ్ మండిపడ్డారు.ఆదివారం సిరిసిల్ల తెలంగాణ భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ రెండు సంవత్సరాలుగా ఆర్టీసీ కార్మికుల సమస్యలను పట్టించుకోకుండా ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వం పూర్తిగా మోసం చేసిందని అన్నారు. గత ప్రభుత్వం కార్మికులకు అండగా ఉందని కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికులను రోడ్డున పడేయాలనే కుట్ర చేస్తున్నారని ఆరోపించారు.అధికారంలో లేనప్పుడు ఒక మాట,అధికారంలోకి వచ్చిన తర్వాత మరో మాట మాటాడటం కాంగ్రెస్ ప్రభుత్వానికి అలవాటైందని విమర్శించారు.ప్రభుత్వం ఆర్టీసీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని,లేదంటే ఆర్టీసీ కార్మికులతో తీవ్ర స్థాయిలో ఉద్యమం చేపడతామని కంచర్ల రవి గౌడ్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఆరెల్లి వినయ్,వడ్లూరి వేణు,ఎండి అజ్జు,వరుణ్, ప్రశాంత్,సాయి,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ మట్టి దందాపై పోలీసుల పంజా

**- రెండు టిప్పర్లు సీజ్, నలుగురిపై కేసు**

**సూర్య, వేములవాడ**




వేములవాడ మండల పరిధిలోని పాత కొడుముంజ గ్రామంలో అక్రమంగా మట్టిని తరలిస్తున్న ముఠా గుట్టును వేములవాడ రూరల్ పోలీసులు రట్టు చేశారు. ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా యథేచ్ఛగా మట్టిని తరలిస్తున్న రెండు టిప్పర్లను స్వాధీనం చేసుకుని, నలుగురిపై కేసు నమోదు చేసినట్లు రూరల్ ఎస్సై వెంకట్రాజం తెలిపారు.పాత కొడుముంజ గ్రామం నుండి సంబంధిత అధికారుల అనుమతి లేకుండా మట్టిని తరలిస్తున్నారన్న సమాచారంతో పోలీసులు తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో మట్టితో వెళ్తున్న రెండు టిప్పర్లను ఆపి తనిఖీ చేయగా, వాటికి ఎలాంటి అనుమతి పత్రాలు లేవని తేలింది.దీంతో టీఎస్02యుఏ7028 నంబర్ గల టిప్పర్ డ్రైవర్ వడ్డె కృష్ణ, యజమాని చంద్రంపేట రమేష్‌తో పాటు టీఎస్02యుసి3653 నంబర్ గల టిప్పర్ డ్రైవర్ లకావత్ సాయి కుమార్, యజమాని లక్ష్మారెడ్డిలపై పోలీసులు కేసు నమోదు చేశారు. అనంతరం రెండు టిప్పర్లను సీజ్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.ఈ సందర్భంగా ఎస్సై వెంకట్రాజం మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా, అనుమతులు లేకుండా మట్టిని గానీ, ఇసుకను గానీ తరలిస్తే ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. అక్రమ రవాణాకు పాల్పడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

# నుస్తులాపూర్‌లో వెల్లివిరిసిన మత సామరస్యం

## - ముస్లిం సోదరులకు సర్పంచ్ దంపతుల 'ఇఫ్తార్' విందు

**సూర్య, తిమ్మాపూర్**

తిమ్మాపూర్ మండలం నుస్తులాపూర్ మక్కా మస్జిద్‌లో గ్రామ సర్పంచ్ తుమ్మనపల్లి సంధ్య - శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు అత్యంత ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామంలోని ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొని, ప్రత్యేక ప్రార్థనల అనంతరం ఉపవాస దీక్షలను విరమించారు. రంజాన్ పవిత్ర మాసాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన ఈ విందులో ముస్లిం సోదరులందరూ ఒకేచోట చేరి సామూహిక ప్రార్థనలు నిర్వహించారు. గ్రామం సుభిక్షంగా ఉండాలని, అందరి మధ్య ప్రేమానురాగాలు వర్ధిల్లాలని వారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మాజీ వైస్ ఎంపీపీ తుమ్మనపల్లి శ్రీనివాస్ రావు మాట్లాడుతూ..రంజాన్ మాసం కేవలం ఉపవాస దీక్షలకే పరిమితం కాదు ఇది శాంతి, సహనం, పరస్పర సహకారం మరియు సోదరభావాన్ని చాటిచెప్పే పవిత్రమైన నెల. మన గ్రామంలో అన్ని మతాల ప్రజలు కులమతాలకు అతీతంగా, ఒకే కుటుంబంలా ఐక్యంగా, సఖ్యతతో జీవించడం మనందరికీ గర్వకారణం" అని కొనియాడారు. భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని ఆయన కోరారు.తమ కోసం ఎంతో ప్రేమతో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేసిన తుమ్మనపల్లి శ్రీనివాస్ రావుపై ముస్లిం సోదరులు ప్రశంసలు కురిపించారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించి, తమ కృతజ్ఞతలను తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మక్కా మస్జిద్ అధ్యక్షులు సయ్యద్ షౌకత్ అలీ, ఉపాధ్యక్షులు మొహమ్మద్ బాబు పటేల్, కార్యదర్శి మొహమ్మద్ నిసార్, ఖజాంచీ సయ్యద్ హుస్సేన్, మస్జిద్ కమిటీ సభ్యులు నెహాల్, జునైద్, జుబైర్, సోహైల్, మహ్మూద్, తదితర ముస్లిం సోదరులు, గ్రామ వార్డు సభ్యులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# కరీంనగర్‌లో మెగా ఎడ్యుకేషన్ ఫేర్‌కు మంచి స్పందన

**సూర్య కరీంనగర్**



తెలంగాణ విద్యా సమితి ఆధ్వర్యంలో కరీంనగర్ పట్టణంలోని TNGO ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన మెగా ఎడ్యుకేషన్ ఫేర్‌ను 62వ డివిజన్ కార్పొరేటర్ పెద్దపల్లి శ్రీలేఖ జితేందర్, 64వ డివిజన్ కార్పొరేటర్ పడాల శ్రీజ-అజయ్‌లు ఘనంగా ప్రారంభించారు.ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరిగిన ఈ ఎడ్యుకేషన్ ఫేర్‌లో దేశంలోని ప్రముఖ యూనివర్సిటీలు, విద్యాసంస్థలు దాదాపు 40కు పైగా పాల్గొని విద్యార్థులకు వివిధ కోర్సులు, ఉన్నత విద్య అవకాశాలు మరియు కెరీర్ మార్గాలపై పూర్తి సమాచారం అందజేశారు.ఈ సందర్భంగా తెలంగాణ విద్యా సమితి రాష్ట్ర అధ్యక్షుడు తారక్ గౌడ్ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులు, ఉన్నత విద్యపై ఆసక్తి ఉన్న యువతకు ఈ ఎడ్యుకేషన్ ఫేర్ మంచి అవకాశమని తెలిపారు. విద్యార్థులకు నిపుణుల ద్వారా ఉచిత మార్గదర్శనం అందించడంతో పాటు కొన్ని యూనివర్సిటీల్లో స్పాట్ అడ్మిషన్లు కూడా తీసుకున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో ICFAI, Marwadi, Kaveri, AMITY, Malla reddy, Next Wave వంటి ప్రముఖ యూనివర్సిటీలు పాల్గొన్నాయి. అలాగే ఈ ఫేర్‌కు హాజరుకాలేకపోయిన వారు మార్చి 17న సిద్ధిపేట, మార్చి 22న ఖమ్మం, మార్చి 29న నిజామాబాద్ మరియు మే 16, 17 తేదీలలో హైదరాబాద్ ఉప్పల్ శిల్పారామంలో నిర్వహించే మెగా ఎడ్యుకేషన్ ఫేర్‌లలో పాల్గొనాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యా సమితి రాష్ట్ర అధ్యక్షుడు తారక్ గౌడ్, జిల్లా అధ్యక్షుడు ఆరెల్లి శ్రీనివాస్, టౌన్ అధ్యక్షుడు ప్రవీణ్ రాజ్, పెద్దపల్లి జితేందర్, పడాల అజయ్, అభినవ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో అంతర్రాష్ట్ర కరాటే చాంపియన్‌షిప్ పోటీలు

**06 సూర్య కరీంనగర్**




కరీంనగర్ జిల్లా కొత్తపల్లి లోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో అంతర్రాష్ట్ర కరాటే చాంపియన్షిప్ పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఒడితల ప్రణవ్ బాబు ముఖ్య అతిథిగా హాజరై క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి, కరాటే ఇన్స్పెక్టర్ వసంత్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరాటే ఆత్మరక్షణకు ఎంతో ఉపయోగపడే క్రీడగా ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు పొందిందని తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించాలని సూచించారు.ఈ పోటీల్లో తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి సుమారు 450 మంది క్రీడాకారులు పాల్గొని బంగారు, రజత, కాంస్య పతకాల కోసం పోటీపడ్డారు. కార్యక్రమంలో కోచ్‌లు, మేనేజర్లు, న్యాయ నిర్ణేతలు, విద్యార్థులు పాల్గొన్నారు.



## తెలుగు నూతన సంవత్సర ఉగాది క్యాలెండర్ ఆవిష్కరణ

**సూర్య కరీంనగర్**



తెలుగు నూతన సంవత్సరం 2026 ఉగాది క్యాలెండర్‌ను ఆదివారం రోజున కరీంన గర్లో మేయర్ కోలగని శ్రీనివాస్ ఆవిష్కరించారు. క్యాలెండర్ ఆవిష్కరణ సందర్భంగా కరీంనగర్ విభాగ్ ప్రముక్ ఇప్పలచ్చన్న మాట్లాడారు. సనా తన ధర్మములో ఈ క్యాలెండర్‌కు మహోన్నతమైన ఉందని, ఆంగ్ల సంవ త్సరం జనవరి నుండి కాకుండా ఉగాది నుండే నూతన సంవత్సర వ్యవ హారాలు జరుగుతాయని తెలిపారు. ఈ క్యాలెండర్‌ను కరీంనగర్ మేయర్ చేతుల మీదుగా ప్రారంభించడం ఎంతో సంతోషకరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బండ రమణా రెడ్డి, జిల్లా ధర్మవరం నిధి ప్రముఖ లంబు సుధాకర్ రెడ్డి, అడ్వకేట్ కే. ప్రభాకర్, ఫుల్ టైమర్ శంకర్, నరసయ్య, లక్ష్మీరాజ్యం తదితరులు పాల్గొన్నారు.

## 54 డివిజన్లో ఘనంగా పోచమ్మ బోనాల వేడుకలు

**సూర్య కరీంనగర్**

కరీంనగర్ నగరపాలక సంస్థ 54 డివిజన్లో పోచమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు. డివిజన్లోని మహిళలు పెద్ద ఎత్తున అమ్మవారికి బోనాలు సమర్పించారు. బోనాల కార్యక్రమం డివిజన్ ప్రముఖులు సుంచు శ్రీనివాస్ (డిష్), సుంచు అనిల్, జెల్లీ కోటేష్ సుంచు అరవింద్, సుంచు మల్లయ్య, సుంచు విద్యాసాగర్,వడ్లూరు శ్రీనివాస్. ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో 54 డివిజన్ కార్పొరేటర్ గొట్టిముక్కుల ఉమారాణి -వెంకట రమణ, కార్పొరేటర్ కల్లేపల్లి శారద, బాలరాజ్‌లతోపాటు డివిజన్ ప్రజలు, మహిళలు భారీ ఎత్తున పాల్గొన్నారు.



## ఘనంగా పోచమ్మ బోనాలు

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ రూరల్ మండలం చామనపల్లిలో అన్ని కుల సంఘాల ఆధ్వర్యంలో గ్రామ దేవత ఐనా పోచమ్మ తల్లికి బోనం చేసి మొక్కులు చెల్లించారు. ప్రతి ఏటా ఉగాది పండగకి ముందు ఇలా గ్రామ దేవతకి బోనం చేయడం అనవాయితీగా చేస్తాం అని గ్రామ ప్రజలు మహిళలు తెలిపారు.శివసత్తుల శివాలు, డీజే పాటలతో,సప్పుల్లతో ఊళ్ళో పండగా వాతావరణం ఏర్పడింది. గ్రామ సర్పంచ్ బోగొండ ఐలయ్య నేత్రుత్వంలో ప్రశాంతంగా పండగను నిర్వహించారు.

## కరీంనగర్‌లో ఉచిత వైద్య శిబిరం

**సూర్య కరీంనగర్**



సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కరీంనగర్ హౌసింగ్ బోర్డ్ కాలనీలో ఆదివారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించిన ఈ మెడికల్ క్యాంప్‌లో పలువురు నిపుణులైన వైద్యులు పాల్గొని ప్రజలకు వైద్య సేవలు అందించారు. ఈ క్యాంప్ ను కార్పొరేటర్ ఆకుల నందిని ప్రారంభించారు.ఈ శిబిరంలో డా.సత్యం (జనరల్ మెడిసిన్), డా.సవిత (గైనకాలజీ), డా.కృష్ణ (ఆర్థోపెడిక్), డా.సాయిబాబా (జనరల్ ఫిజిషియన్) తదితరులు పాల్గొని రోగులను పరీక్షించారు.బీపీ, షుగర్ పరీక్షలతో పాటు అవసరమైన వారికి ఉచిత మందులు కూడా అందజేశారు.సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు చందా సుధాకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు, కాలనీ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యార్థుల ఫీజు రీ ఎంబర్స్మెంట్ బకాయిల విడుదలకై పోరు దీక్షలో పాల్గొన్న జిల్లా బీసీ నాయకులు

**సూర్య కరీంనగర్**



విద్యార్థుల ఫీజు రీ ఎంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలని బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన పోరు దీక్షలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాచమల్ల రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్‌లు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం ముఖ్య అతిథులు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ రాష్ట్ర శాసన మండలి సభ్యులు సిరికొండ మధుసూదనాచారి, ఎల్ రమణ, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల ఫీజు బకాయిలు విడుదలలో జాప్యం చేస్తూ వల్ల చదువులు కుంటుపడేల చేస్తుందని ఆవేదన చేశారు. ప్రస్తుత ప్రభుత్వం గత ప్రభుత్వ బకాయిలు విడుదల చేయడం అని అనడం బాధ్యత రాహిత్యమని అలాంటప్పుడు గత ప్రభుత్వ పన్నుల బకాయిలను ఎందుకు వాడుకుంటున్నారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అసెంబ్లీ,శాసన మండలిలో బిఆర్ఎస్ తరుపున ఈ ఫీజు బకాయిలపై మాట్లాడుతామని నాయకు తెలిపారు.ఇప్పటికైనా బేషరతుగా విద్యార్థుల బకాయిలు 500 కోట్లు వెంటనే విడుదల చేయాలనిలేని పక్షంలో అసెంబ్లీని ముట్టడిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## ప్రజలకు అందుబాటులో నిత్యవసర సరుకులు

**సూర్య,రాయికల్**



రాయికల్ మండలం అల్లిపూర్ గ్రామంలో ప్రజలకు అందుబాటులో నిత్యవసర సరుకులు ఉంచేందుకు వారసంతను ఎంపీవో సుష్మ,గ్రామ సర్పంచ్ ఎంబారి గౌతమి వెంకటేష్ ప్రారంభించారు. మండల గ్రామీణ ప్రాంత రైతులు, వ్యాపారులు తమ ఉత్పత్తులను నేరుగా విక్రయించుకునేలా ఈ వారసంత ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గురులింగం వినయ్ కుమార్,గ్రామ వార్డ్ మెంబర్స్, గ్రామ పంచాయతీ ఇన్చార్జ్ సెక్రెటరీ శ్రీహరి, కారోబార్ రాజేందర్,ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మల్టీ పర్పస్ వర్కర్ల సేవలు వెలకట్టలేనివి

**- సర్పంచ్ దాసరపు సరోజన - రాజేంద్ర ప్రసాద్**

**సూర్య, వీణవంక**

గ్రామ పరిశుభ్రతలో నిత్యం శ్రమిస్తున్న మల్టీ పర్పస్ వర్కర్ల కృషితోనే గ్రామాలు ఆదర్శవంతంగా తీర్చిదిద్దబడుతున్నాయని, వారి సేవలు వెలకట్టలేనివని సర్పంచ్ దాసరపు సరోజన-రాజేంద్ర ప్రసాద్ అన్నారు. వీణవంక మండలంలో 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' ఉత్సాహంగా కొనసాగుతోంది. గ్రామాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న క్షేత్రస్థాయి కార్మికుల సేవలను గుర్తించి, వారిని గౌరవించుకోవడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం సాగుతోంది. ఇందులో భాగంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మండలంలోని గ్రామ పంచాయతీ పరిధిలో పనిచేస్తున్న పంచాయతీ మల్టీ పర్పస్ వర్కర్లను సర్పంచ్ దాసరపు సరో జన-రాజేంద్ర ప్రసాద్ శాలువా, పూలమాలతో ఘనంగా సన్మా



నించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ... ఎండ, వాన అని చూడకుండా గ్రామం కోసం కష్టపడుతున్న కార్మికుల సేవలు మరువలేనివని కొనియాడారు. వారిని గౌరవించుకోవడం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తాళ్లపల్లి మహేష్, పంచాయతీ కార్యదర్శి యశోద, వార్డు సభ్యులు నీల శ్రీకాంత్, రెడ్డి రాజుల కళ్యాణి బిక్షపతి, గెల్లు కుమార్, అనూష అవినాష్, దాసారపు కొమరయ్య, గ్రామస్తులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

**- రెడ్డిపల్లిలో...**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా వీణవంక మండలంలోని రెడ్డిపల్లి గ్రామపంచాయతీ పరిధిలో పని చేస్తున్న మల్టీ పర్పస్ వర్కర్లను శాలువాలతో సర్పంచ్ కర్ర విజయ భవాని రెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారి సేవల గురించి కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఉయ్యాల రాణి రాజు, వార్డు సభ్యులు నాగరాజు, వడ్డేపల్లి సుజాత, బండి మహేష్, గుంటి తిరుపతి, పంచాయతీ కార్యదర్శి హరీష్, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



# బిఎస్‌పి సంకల్ప సభకు భారీ ఎత్తున బయలుదేరిన నాయకులు

**సూర్య, జమ్మికుంట**

బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) వ్యవస్థాపకులు కాన్షిరాం 92వ జయంతి సందర్భంగా ఆదివారం అదిలాబాద్ జోన్ సిరిసిల్లలో నిర్వహించనున్న బహుజన రాజ్యాధికార సంకల్ప సభకు జమ్మికుంట ప్రాంతం నుండి బీఎస్పీ నాయకులు భారీగా బయలుదేరారు. ఈ సందర్భంగా బీఎస్పీ నాయకులు మారపల్లి మొగిలయ్య, డాక్టర్ అంబాల ప్రభాకర్ మాట్లాడుతూ, మాన్యవర్ కాన్షిరాం తన ఉన్నత సైంటిస్ట్ ఉద్యోగానికి రాజీనామా చేసి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచనలను స్ఫూర్తిగా తీసుకుని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు అగ్రవర్ణ పేదలకు రాజ్యాధికారం




సాధించాలనే లక్ష్యంతో బహుజన సమాజ్ పార్టీని స్థాపించారని పేర్కొన్నారు. బహుజనుల ఐక్యతతోనే సమాజంలో సమానత్వం సాధ్యమని, రాజ్యాంగ పరిరక్షణతో పాటు సామాజిక న్యాయం కోసం బహుజన సమాజం ఒక్కటై ముందుకు సాగాలని వారు పిలుపునిచ్చారు. కాన్షిరాం జయంతి సందర్భంగా హుజురాబాద్ నియోజకవర్గంలోని అన్ని మండలాల బీఎస్పీ నాయకులు పెద్ద సంఖ్యలో బహుజన రాజ్యాధికార సంకల్ప సభకు హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు డాక్టర్ అంబాల ప్రభాకర్, వీణవంక మండలం దేశాయిపల్లి మాజీ సర్పంచ్ కొయ్యడ లావణ్య లక్ష్మణ్, మామిండ్ల మల్లయ్య, దాసారపు ప్రవీణ్, బీఎస్పీ సోషల్ మీడియా ఇంచార్జ్ మంద జగన్, తిరుపతి, వెంకటేష్, అన్వేష్, మనోజ్, ప్రవీణ్, శ్రీనాథ్, రాజేష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# పేరేమో రైతు భరోసా...

**- జరిగేది మాత్రం రైతుకు నిరాశే...**

**సూర్య, వీణవంక**



పేరుకు తగ్గట్టు రైతు భరోసా... రైతులకు భరోసా ఇవ్వాల్సింది పోయి రైతులకు నిరాశ మిగిల్చే పతకంగా రైతు భరోసా తయారైందని బొంతుపల్లి సర్పంచ్ బావు సంపత్, మాజీ ఉప సర్పంచ్ చదువు జితేందర్ రెడ్డిలు ఒక ప్రకటనలో అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు పెట్టుబడికి ప్రైవేట్ వారివద్ద బాకీలు తేవద్దనే ఉదేశ్యంతో గత ప్రభుత్వం 2018లో రైతు బంధు పథకం ప్రారంభించి రైతులకు సకాలంలో గత ప్రభుత్వం పెట్టుబడి సాయం అందించేదని అన్నారు. 2023లో ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత 2025 జనవరిలో రైతు భరోసాగా పేరు మార్చిన తరువాత ఒక సారి మాత్రమే రైతు భరోసా జమ చేసారని అన్నారు. 2025-26 బడ్జెట్ లో రెండు పంటలకు నిధులు కేటాయించి ఈరోజు వరకు రెండో పంటకు రైతు భరోసా విడుదల చేయక పోవడం రైతుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణికి నిదర్శనమని అన్నారు. మున్సిపల్ ఎన్నికల ముందు ఫిబ్రవరి 17 ఎన్నికల కోడ్ ముగియగానే రైతులకు రైతు భరోసా విడుదల చేస్తామని ప్రకటించినా అమలు కాలేదని అన్నారు. ఆర్థిక సంవత్సరం ముగిసిపోతే నిధులు రద్దు అయ్యే అవకాశం ఉందని, వెంటనే రైతు భరోసా నిధులు విడుదల చేయాలని ముక్త కంఠంతో డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచులు నరహరి మల్లారెడ్డి, బావు రాయమల్లు, రైతులు గోపాల్ రెడ్డి, వీరస్వామి, చదువు రాజిరెడ్డి, పొన్నాల ముత్తయ్య, గోపాల్ చారి, కుమారస్వామి తదితరులు ఉన్నారు.

# ఎస్సీ-ఎస్టీల సంక్షేమానికి ప్రత్యేక దృష్టి సారించాలి

**- ఎస్సీ-ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య సూచన**

**సూర్య, కరీంనగర్**

ఎస్సీ, ఎస్టీ వర్గాల సంక్షేమానికి అధికారులు ప్రత్యేక దృష్టి సారించి పని చేయాలని రాష్ట్ర ఎస్సీ-ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య సూచించారు. ఆదివారం ప్రైవేట్ కార్యక్రమం కోసం కరీంనగర్‌కు



విచ్చేసిన ఆయనకు నగరంలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద అధికారులు ఘన స్వాగతం పలికారు. ఇన్‌చార్జి ఎస్సీ కార్పొరేషన్ ఈడీ తిరుపతిరావు, జిల్లా ఎస్సీ వెల్ఫేర్ అధికారి విజయపాల్ రెడ్డి, ఇన్‌చార్జి జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారి దివాకర్ రావు తదితరులు బొకేలు అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా చైర్మన్ వెంకటయ్య జిల్లాలో ఎస్సీ, ఎస్టీ వర్గాల సంక్షేమం, అమలు చేస్తున్న పథకాలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎస్సీ, ఎస్టీల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని చైర్మన్ సూచించారు. అధికారులు బాధ్యతాయుతంగా పనిచేస్తూ పేద ప్రజల అభ్యున్నతికి కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు.

# సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడకండి

**- వీణవంక ఎస్ఐ తిరుపతి**

**సూర్య, వీణవంక**

ప్రస్తుత డిజిటల్ యుగంలో పెరిగిపోతున్న సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వీణవంక ఎస్ఐ ఆవుల



తిరుపతి సూచించారు. గ్రామ ప్రజలకు సైబర్ భద్రతపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేరగాళ్లు రకరకాల పద్ధతుల్లో సామాన్యులను దోచుకుంటున్నారని పేర్కొన్నారు. తక్కువ ధరకే హోటల్ బుకింగ్స్, టూర్ ప్యాకేజీలంటూ వచ్చే నకిలీ లింకులను నమ్మవద్దని, కేవలం అధికారిక వెబ్‌సైట్ల ద్వారానే బుకింగ్స్ చేసుకోవాలని, ఖాళీ స్థలాల్లో సెల్ టవర్ల ఏర్పాటు లేదా ప్రభుత్వ పథకాల ఆశ చూపి ముందస్తుగా ఫీజులు అడిగితే అది ఖచ్చితంగా మోసమేనని గుర్తించాలని అన్నారు. బ్యాంకు అధికారులు లేదా కస్టమర్ కేర్ ప్రతినిధులమని ఫోన్ చేసే వారికి మీ ఓటిపి, పిన్ నంబర్లు పొరపాటున కూడా చెప్పకూడదని తెలిపారు. సోషల్ మీడియాలో ఎవరైనా వేధింపులకు లేదా బెదిరింపులకు పాల్పడితే భయపడకుండా వెంటనే పోలీసులను ఆశ్రయించాలని, సైబర్ నేరానికి గురైనట్లు గుర్తిస్తే ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే 1930 సైబర్ హెల్ప్‌లైన్ నంబర్‌కు కాల్ చేయాలని లేదా సమీపంలోని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని ఈ సందర్భంగా ఎస్ఐ తిరుపతి ప్రజలను కోరారు.

# ఘనంగా పోచమ్మ ఎల్లమ్మ బోనాలు

**సూర్య గన్నేరువరం**

గన్నేరువరం మండలం చీమలకుంటపల్లి గ్రామంలో బామండ్ల యువసేన ఆధ్వర్యంలో పోచమ్మ ఎల్లమ్మ బోనాలు చేయడం జరిగింద. డప్పుల మోతలతో ఆడబిడ్డలు నెత్తిన బోనలు పెట్టుకొని శివసత్తుల



ఆటలతో బోనాల జాతర మారు మ్రోగడం జరిగింది. ఈ కార్యక్రమంలో బ్రహ్మాండమైన ఊరేగింపుతో పోచమ్మ ఎల్లమ్మ బోనాలు చేయడం జరిగింది

# వాకర్స్ సమస్యలు పరిష్కరిస్తా...

**- చైర్ పర్సన్ సుహాసిని**

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో ఉన్న వాకర్స్ సమస్యలను పరిష్కరిస్తానని హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ రొంటాల సుహాసిని అన్నారు. ఆదివారం హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో ఆమె వాకర్స్‌తో కలిసి మైదానంలో పర్యటించారు. ఈ సందర్భంగా వాకర్స్ సమస్యల గురించి అందరిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ...శారీరక ఆరోగ్యం కోసం ప్రతిరోజు వందలాది మంది వాకర్స్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానముకు వస్తున్నారని, వారికి ఉన్న సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు. వాకర్స్ కోసం టాయిలెట్లు త్వరలో నిర్మించడం జరుగుతుందని, వాకింగ్ ట్రాక్ పూర్తి అయ్యేలా అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటానని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు తాళ్లపెల్లి రమేష్, ఇల్లందుల సమ్మయ్య, బొరగాల మొగిలి, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కొమురవెల్లి హరిప్రసాద్, కోశాధికారి శ్రీనివాస్ రెడ్డి, సభ్యులు ముషం రాజేందర్, కందాల రమేష్, నాయకులు కోయల్కార్ బాలాజీ, ఉప్పు శ్రీనివాస్ పటేల్, పున్నం చందర్, భీమగోని సురేష్, కేశిరెడ్డి నరసింహా రెడ్డి, మాజీ అధ్యక్షులు గోవర్ధన్, పాక సతీష్, బత్తుల రాజలింగం, వేల్పుల రత్నం, పొడిశెట్టి వెంకట రాజశీ తదితరులు పాల్గొన్నారు.

# గుమ్లాపూర్‌లో రెడ్డి సంఘం ఎన్నికలు

**సూర్య చొప్పదండి**



చొప్పదండి మండలంలోని గుమ్లాపూర్ గ్రామంలో రెడ్డి సంఘం ఎన్నికలు ఆదివారం జరిగినాయి. మొత్తం ఓట్లు 122 పోలవగా 5 ఓట్లు చెల్లనివిగా, మిగతావి కోస్నా శ్రీనివాస్ రెడ్డికి 35 ఓటు రాగ, ఒంటెల గంగారెడ్డికి 82 ఓటు వచ్చినవి, 47 ఓట్ల మెజార్టీతో రెడ్డి సంఘం అధ్యక్షులుగా ఒంటెల గంగారెడ్డి గెలుపొందగా, ఉపాధ్యక్షులుగా ఎడవల్లి రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా వెల్మ బాపిరెడ్డి, కోశాధికారిగా రూపిరెడ్డి హనుమంత రెడ్డి ఎన్నికైనారు. ఇట్టి ఎన్నికలను, ఎన్నికల అధికారులు కుర్మాచలం రత్నాకర్, బొడిగ రాములు ధ్రువీకరించినారు. గెలిచిన అభ్యర్థులకు రెడ్డి సంఘ సభ్యులు శుభాకాంక్షలు తెలియజేసినారు.

# పదోన్నతి పొందిన వెటర్నరీ అసిస్టెంట్‌కు సన్మానం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల జిల్లా నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఫోర్త్ క్లాస్ ఉద్యోగినుండి వెటర్నరీ ఆసిస్టెంట్ గా పదోన్నతి పొందిన



సిరికొండ రాజేందర్ ను సంఘం పక్షాన ఆదివారం ఘనంగా సన్మానించారు. నాల్గవ తరగతి ఉద్యోగుల సంగా భవనంలో జిల్లా అధ్యక్షులు క్యారంగుల అరుణ ఆధ్వర్యంలోసిరికొండ రాజేందర్ ను శాలువాతో సన్మానించి పూల మొక్క అందజేశారు. భవిష్యత్తులో మరిన్ని పదొన్నతులు పొందాలని అరుణ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఉమ్మడి నారాయణ, కోశాధికారి చిర్ర సతీష్ కుమార్, కడప భాగ్య, గుండరపు రాజేశం, పిల్ల శ్రీను, దికొండ రజిత, జుంబర్తి అరుణ, ఉద్యోగులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆలోచన విధానంతో సమసమాజ నిర్మాణానికి కృషి చేయాలి

## - జగిత్యాల మున్సిపల్ కౌన్సిలర్ దుమాల రాజ్ కుమార్

**సూర్య జగిత్యాల**

అంబేద్కర్ ఆశయాలు, ఆలోచన విధానం ఆదర్శంగా ప్రతి ఒక్కరం సమసమాజ నిర్మాణం కోసం పనిచేయాలని జగిత్యాల మున్సిపల్ కౌన్సిలర్ ధూమాల రాజ్ కుమార్ అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో ఆదివారం ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ హైదరాబాద్ కార్యవర్గ సభ్యుడు, డిక్కీ జిల్లా కో-ఆర్డినేటర్ నల్ల శ్యామ్ ఆధ్వర్యంలో ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న అంబేద్కర్ స్మరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా రాజ్యాంగ నిర్మాత డా. బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి మాజీ ఎస్సీ, ఎస్టీ, అట్రాసిటీ మెంబర్, జగిత్యాల మున్సిపల్ కౌన్సిలర్ దుమాల రాజ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అంబేద్కర్ సేవలను స్మరించుకుంటూ ఆయన ఆలోచనలు, ఆశయాలను సమాజంలో విస్తృతంగా వ్యాప్తి చేయాలని పేర్కొన్నారు.డా. బాబాసాహెబ్ అంబేద్కర్ భారతదేశానికి అందించిన సేవలు అపారమైనవని అన్నారు. దేశంలోని బడుగు, బలహీన వర్గాలకు సమాన హక్కులు కల్పించేందుకు ఆయన జీవితాంతం పోరాటం చేశారని పేర్కొన్నారు. భారత రాజ్యాంగాన్ని రూపకల్పన చేసి ప్రతి పౌరుడికి సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం అందేలా మార్గం చూపిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు.రాచరికం బ్రిటిష్ పాలనలో అణగారిన వర్గాలు ఎదుర్కొన్న అన్యాయాలను తొలగించేందుకు అంబేద్కర్ రాజ్యాంగంలో గొప్ప విలువ



లను పొందుపరిచారని తెలిపారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన కృషి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు.సమాజంలో ఐక్యత ఎంతో అవసరమని, బహుజనులు పరస్పర విభేదాలకు లోనవకుండా ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. సమస్యలు తలెత్తినప్పుడు పరస్పర చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని సూచించారు.అంబేద్కర్ భావజాలాన్ని విస్తృతంగా ప్రచారం చేస్తూ ప్రతి ఆదివారం ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా సమాజంలో చైతన్యం పెరుగుతుందని తెలిపారు.'డిక్కీ' జిల్లా కో-ఆర్డినేటర్ నల్ల శ్యామ్ మాట్లాడుతూ డా. బాబాసాహెబ్ అంబేద్కర్ దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. సమానత్వం, స్వేచ్ఛ, సామాజిక న్యాయం అనే మహోన్నత విలువలను దేశ ప్రజలకు అందించిన మహనీయుడు అంబేద్కర్ని పేర్కొన్నారు. భారత రాజ్యాంగాన్ని రూపొందించి ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించిన గొప్ప దూరదృష్టి నాయకుడు ఆయన అని కొనియాడారు.సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం అంబేద్కర్ జీవితాంతం పోరాటం చేశారని తెలిపారు. బడుగు, బలహీన వర్గాలు విద్య ద్వారా ముందుకు రావాలని ఆయన ఎప్పటికప్పుడు ప్రోత్సహించారని అన్నారు. అంబేద్కర్ ఆశయాలు ఆలోచనలు భవిష్యత్ తరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని చెప్పారు. మహిళల హక్కుల పరిరక్షణ కోసం అంబేద్కర్ ఎంతో కృషి చేశారని గుర్తుచేశారు. మహిళలకు సమాన హక్కులు, అవకాశాలు కల్పించడంలో ఆయన పాత్ర ఎంతో గొప్పదని అన్నారు. సమాజంలో సమానత్వం, సోదరభావం నెలకొల్పడం ద్వారా అంబేద్కర్ ఆశయాలను సాకారం చేయాలని కోరారు. యువత అంబేద్కర్ బాటలో నడిచి సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం బహుజన నాయకుడు మాన్యశ్రీ కాన్షిరాం జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో బిఎస్పీ జిల్లా అధ్యక్షులు బొల్లంపల్లి సంపత్ కుమార్,నర్ర రాజేందర్, తక్కళ్ళ దేవయ్య, ఆనంతుల కాంతారావు,కాయితి శ్రీనివాస్,నకుమల్ల లక్ష్మీనారాయణ, కంటె అంజయ్య, ముద్దమల్ల ఆనంద్ ప్రవీణ్ కుమార్,రుద్ర మనోహర్, దుర్గం మోహన్, సంకె మహేష్, పల్లె రమేష్, చెనల్ల సుమన్, దమాల గంగాధర్, దుమాల చంద్రం, బడుగు రాజేందర్, బొల్లారపు గిరిధర్, అక్కినపల్లి కాశీనాథం,దాసరి ప్రవీణ్, దాసరి లచ్చయ్య, సుంకరిపల్లి అశోక్, బొల్లం ప్రభాకర్, మల్యాల గంగాధర్, బోనగిరి మల్లారెడ్డి, దాసండ్ల కమలాకర్,తదితర అంబేద్కర్ వాదులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## హిమ్మత్ నగర్‌లో దాతృత్వం

**- పోచమ్మ ఆలయానికి బోరింగ్ సౌకర్యం**

**సూర్య, వీణవంక**



మండలంలోని హిమ్మత్ నగర్ గ్రామంలో మానవత్వం పరిమళించింది. గ్రామ 2వ వార్డు సభ్యులు కర్నకంటి నవ్య-భాస్కర్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ గెల్లు రమేష్‌ల సలహా మేరకు, ప్రముఖ దాత రాచర్ల ప్రవీణ్ తన తల్లి (రాచర్ల రాయమల్లు సతీమణి) జ్ఞాపకార్థం రూ. 45,000 వ్యయంతో పోచమ్మ దేవాలయ ఆవరణలో బోరింగ్ వేయించారు. ఈ బోరింగ్ సౌకర్యాన్ని గ్రామ సర్పంచ్ జడల శ్రీకాంత్ ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ... గ్రామాభివృద్ధిలో భాగస్వాములవుతూ, సేవా దృక్పథంతో ముందుకు వచ్చిన రాచర్ల ప్రవీణ్‌ను, వారి కుటుంబాన్ని ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి గ్రామానికి అండగా నిలవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీనివాస్, వార్డు సభ్యులు స్వప్న-రమేష్, దాసరి రమేష్, బోంతల రవీందర్, మ్యాక వెంకన్న, గుంపుల రమ, రవుసాల వినోద, మాజీ ఎంపిటిసి నల్ల మమత-తిరుపతి రెడ్డి, నాయకులు నల్ల కొండల్ రెడ్డి, రవీందర్ రెడ్డి, సదాశివ రెడ్డి, రఘువరన్, లడె సంపత్ రావు, దాసరి వీరన్న, లడె రజిత, మ్యాక సంపత్, లకోట వెంకన్న, మ్యాక రాజయ్యతో పాటు గ్రామ సిబ్బంది సమ్మయ్య, రాజయ్య, మహేష్, గ్రామ ప్రజలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.దేవాలయానికి నీటి సౌకర్యం కల్పించిన దాతలను గ్రామస్తులు శాలువాలతో ఘనంగా సత్కరించి, అభినందనలు తెలిపారు.

## రేచపల్లి మహేంద్ర సంఘం అధ్యక్షుడుగా సంతోష్

**సూర్య సారంగాపూర్**



సారంగాపూర్ మండలంలోని రేచపల్లి గ్రామ మహేంద్ర సంఘం అధ్యక్షుడుగా చందా సంతోష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ప్రధాన కార్యదర్శిగా మామిడిపల్లి రాజేశం,ఉపాధ్యక్షుడుగా బొమ్మిడి రాజేశం,ప్రచార కార్యదర్శిగా నాగురి రమేష్, గౌరవ అధ్యక్షుడుగా బొమ్మిడి లచ్చన్నలను ఎన్నుకున్నట్లు కుల సంఘ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా నూతన మహేంద్ర సంఘ సభ్యులను బేర మహేష్, గ్రామస్తులు అభినందించారు.

## కల్వచర్లలో పోచమ్మ గుడికి భక్తుల సందడి

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం కలవచర్ల గ్రామంలోని పోచమ్మ గుడి ఆవరణలోని మదన పోచమ్మ, బంగారు పోచమ్మ, మంకాలమ్మ లతోపాటు, దుర్గమ్మ-పెద్ద దేవర దేవతల గుడికి భక్తులు తమ కుటుంబంతో వచ్చి భారీగా మొక్కులు చెల్లించారు. ప్రతి సంవత్సరం ఉగాది ముందు అమ్మవార్లకు ఆనవాయితీగా ప్రతి ఇంట బోనం వండి అమ్మవార్లకు నైవేద్యంగా అర్పిస్తారు. నైవేద్యం తో పాటు పసుపు, కుంకుమ, బెల్లం, చక్కెర, పప్పులతో పాటు ఉల్లిగడ్డ, కోడిగుడ్డు, నిమ్మకాయలు సమర్పించి కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించి, తమ మొక్కుబడి ప్రకారంగా కోళ్లను, మేకలను కోసి తమ కుటుంబ సభ్యులు పిల్లాపాపలు, పాడి పంటలతో చల్లగా చూడాలని అమ్మవార్లను వేడుకున్నారు. తమ పిల్లల విద్యాభ్యాసం పరీక్షల సమయం కావడంతో అన్ని పరీక్షలలో మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలని, మంచి ర్యాంకులు సాధించాలని ప్రత్యేక పూజలతో అమ్మవార్లను కొలుస్తూ, కలవచర్ల గ్రామస్తులే కాకుండా సింగరేణి సెంటినరీకాలనీ ప్రాంతం నుంచి సందడిగా భారీగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బొంతు శ్రీదేవిని మర్యాద పూర్వకంగా కలిసిన తన అభిమాని వికలాంగుడు ఓదెల నరేష్...

**- అతి త్వరలో శ్రీదేవి కి తన పేరు మీద కవిత రాసి ఈ నెలలో ఇస్తాను అని హామీ ఇచ్చిన వికలాంగుడు...**

**సూర్య బోయినపల్లి..**



న్నిరుపేద మధ్యతరగతి వికలాంగుడు ఓదెల నరేష్ హైదరాబాద్‌లోని కుషాయిగూడ మెట్రో ఉదయం ఆఫీస్‌లో శ్రీదేవిని మర్యాద పూర్వకంగా కలిసిన ఓదెల నరేష్ శ్రీదేవి అక్క అంత మంచి మనస్సున్న వ్యక్తిని నేను ఎప్పుడు నా జీవితంలో చూడలేదు అని వికలాంగుడు అన్నాడు. శ్రీదేవి అక్క కూడా వికలాంగుడు నరేష్ కి ఎప్పుడు నా వంతు సహాయం ఉంటుంది అని హామీ ఇచ్చారు.వేములవాడ రాజన్న ఆశీర్వాదంతో మంచి ఆరోగ్యంతో జీవించాలని వికలాంగుడు నరేష్ కోరారు.

## జమ్మికుంటలో రైలు పట్టాలపై తెగిపడిన తల

**సూర్య జమ్మికుంట**



జమ్మికుంట రైల్వే స్టేషన్ సమీపంలో గుర్తుతెలియని ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సుమారు 35 సంవత్సరాల వయస్సు ఉన్న ఈ వ్యక్తి రైల్వే పట్టాలపై తలపెట్టి పడుకోవడంతో రైలు దూసుకెళ్లి తల, శరీరం వేర్వేరుగా పడిపోయాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించి కేసు నమోదు చేశారు. మృతుడి వివరాలు తెలియాల్సి ఉంది.

## రోడ్డు దాటుతుండగా విధి వంచన...

**- ఒకరి మృతి, ఇద్దరికి గాయాలు**

**సూర్య, తిమ్మాపూర్**



తిమ్మాపూర్ మండలం రాజీవ్ రహదారిపై ఆదివారం సాయంత్రం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా, మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు మరియు బాధితుల కథనం ప్రకారం ఆర్టీసీ సంస్థలో పనిచేస్తున్న కోటిరెడ్డి (50) అనే వ్యక్తి కరీంనగర్ నుండి వస్తూ, సాయంత్రం 7 గంటల సమయంలో తిమ్మాపూర్ మండలంలోని శ్రీ చైతన్య కళాశాల వద్ద బస్సు దిగి రోడ్డు దాటుతున్నారు. అదే సమయంలో హైదరాబాద్ వైపు నుండి కరీంనగర్ వైపు బైక్‌పై వస్తున్న భగత్ నగర్ ఏరియాకు చెందిన రానా ప్రతాప్ (40), అర్జున్ (30)లు రోడ్డు దాటుతున్న కోటిరెడ్డిని బలంగా ఢీకొన్నారు.ఈ ప్రమాద తీవ్రతకు బైక్ నడుపుతున్న రానా ప్రతాప్ అక్కడికక్కడే మృతి చెందాడు. రోడ్డు దాటుతున్న కోటిరెడ్డి కాలు విరగగా, బైక్ వెనుక కూర్చున్న అర్జున్‌కు తలపై బలమైన గాయమైంది. ప్రమాద సమాచారం అందుకున్న వెంటనే తిమ్మాపూర్ 108 సిబ్బంది ఈఎంటి శ్రీధర్, పైలెట్ రవిలు ఘటనా స్థలానికి చేరుకున్నారు. గాయపడిన కోటిరెడ్డి, అర్జున్‌లకు ప్రాథమిక చికిత్స అందించి, మెరుగైన వైద్యం కోసం 108 వాహనంలో కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## మహనీయుడు కాన్షిరాం ఆశయాలను కొనసాగిద్దాం

**సూర్య కోనరావుపేట**

మహనీయుడు కాన్సిరాం ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించేలా కృషి చేయాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎల్లయ్య, సర్పంచ్ కుంటేలి నాగరాజు కోరారు. ఆదివారం కోనరావుపేట మండలం సుద్దాలలో మాన్యశ్రీ విగ్రహ ఆవిష్కరణ కమిటీ అధ్యకులు దొబ్బల స్వామీ ఆధ్వర్యంలో కాన్షిరాం 92వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పలువురు నాయకులు పూలమాలలు నివాళులర్పించి, కేక్ కట్ చేశారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సాయి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నాయిని ప్రభాకర్ రెడ్డి, వార్డు సభ్యులు బుర్ర రమేష్, కనకసిద్దిరాములు, ప్రణీత భూమేష్, ఉపాధ్యక్షుడు ప్రభాకర్,శేఖర్, బీమ్ ఆర్మీ అధ్యక్షుడు ప్రవీణ్, ప్రముఖ ఎన్నారై వెంకటేష్, నాయకులు దొబ్బల నరేష్, కచ్చకాయల మహేష్, బాలరాజు, నీరటి సంజీవ్, గెంటే శ్రీనివాస్, దేవయ్య నాయకులు, యువకులు పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికులకు సామాగ్రి పంపిణీ

**సూర్య - ఎలిగేడు**



ఎలిగేడు మండలంలోని నర్సాపూర్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక (99 రోజుల కార్యక్రమం)లో భాగంగా గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులకు అవసరమైన సామాగ్రి మరియు నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సర్పంచ్ పల్లెర్ల వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ గ్రామ పరిశుభ్రతలో పారిశుధ్య కార్మికుల పాత్ర ఎంతో ముఖ్య మని తెలిపారు. వారు ఆరోగ్యంగా ఉండి తమ విధులు సమర్థంగా నిర్వర్తించేందుకు అవసరమైన సామాగ్రిని అందజేస్తున్నామని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామపంచాయతీ కార్యదర్శి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఎర్రబెల్లి స్వర్ణను కలిసిన కర్ర సత్య ప్రసన్నా రెడ్డి..

**సూర్య రామడుగు**



తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలుగా ఎర్రబెల్లి స్వర్ణ ఆదివారం పదవీ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్నారెడ్డి కలిసి పూల బోకెను ఇచ్చి కృతజ్ఞతలు తెలిపారు.

# నగరంలో స్వచ్ఛత కార్యక్రమాలు కొనసాగిస్తాం

## - గోదావరి ఘాట్‌లో స్వచ్ఛత డ్రైవ్ - 'సన్ డే-ఫన్ డే' థీమ్‌తో భారీ శుభ్రత కార్యక్రమం
## - రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి

**సూర్య-గోదావరిఖని**



ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా చేపట్టిన స్వచ్ఛత కార్యక్రమాలను ఇక ముందు కూడా కొనసాగిస్తామని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మార్చి 6 నుంచి 15 వరకు నిర్వహిస్తున్న కార్యక్రమాల చివరి రోజు ఆదివారం గోదావరిఖని పుష్కర ఘాట్ వద్ద "సన్ డే-ఫన్ డే" థీమ్‌తో ప్రత్యేక సానిటేషన్ డ్రైవ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ సీడీఎంఏ కార్యాలయం నుంచి వచ్చిన జాయింట్ డైరెక్టర్ వేణుగోపాల్ రెడ్డి, డిప్యూటీ మేయర్ పాతపల్లి ఎల్లయ్య, జిల్లా అదనపు కలెక్టర్, రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె.అరుణశ్రీతో పాటు పలువురు కార్పొరేటర్లు, అధికారులు, సిబ్బంది, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు. గోదావరి నదిలో పేరుకు పోయిన చెత్తను తొలగించి శుభ్రపరిచే కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా మేయర్ మహం కాళి స్వామి మాట్లాడుతూ స్వచ్ఛతకు మారుపేరుగా రామగుండం నగరాన్ని తీర్చిదిద్దడమే తమ పాలకవర్గ లక్ష్యమని అన్నారు. ప్రజలందరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. రాబోయే గోదావరి పుష్కరాల సందర్భంగా లక్షలాది భక్తులు రామగుండానికి వచ్చే అవకాశం ఉండటంతో అవసరమైన ఏర్పాట్ల కోసం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు సర్వే నిర్వహించి డీపీఆర్ తయారు చేసి ప్రభుత్వానికి సమర్పించినట్లు తెలిపారు. సుమారు రూ.150 కోట్ల నిధులు మంజూరు చేయించేందుకు ఎమ్మెల్యే కృషి చేస్తున్నారని చెప్పారు. జాయింట్ డైరెక్టర్ వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ రామగుండం నగరంలో ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక అమలు తీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. గోదావరి నదీ తీరంలో ప్రతి నెల ఒకసారి ప్రత్యేక శుభ్రత కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. నదిలో వ్యర్థాలు వేయకుండా ప్రజల్లో అవగాహన కల్పించాలని అన్నారు. కమిషనర్ జె. అరుణశ్రీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల కార్యాచరణ ప్రణాళికను నగరంలో సమర్థవంతంగా అమలు చేస్తున్నామని తెలిపారు.నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో సుమారు 500 మంది స్వచ్ఛందంగా పాల్గొని నదిలో పడేసిన వ్యర్థాలను ఏరి సంచుల్లో నింపి ట్రాక్టర్ల ద్వారా డంపింగ్ యార్డుకు తరలించారు. మేయర్ మహంకాళి స్వామి కార్యక్రమం మొత్తం సమయంలో సూచనలు ఇస్తూ పాల్గొన్న వారిని ఉత్సాహపరిచారు. డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు, అదనపు కలెక్టర్ కూడా స్వయంగా పనిలో పాల్గొన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ రామగుండం ప్రతినిధులు రాజేందర్, సారయ్య నేతృత్వంలో పాల్గొన్న వారికి అల్పాహారం ఏర్పాటు చేశారు. కార్యక్రమం జరుగుతున్న తీరును మేయర్ ఫోన్ ద్వారా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్‌కు వివరించారు. అనంతరం నగర పాలక సంస్థ కార్యాలయం వెనుక ఖాళీ స్థలంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. స్వచ్ఛదనం తో పాటు పచ్చదనం పెంపొందించడానికి కూడా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని మేయర్ తెలిపారు. ఇంకా నగర పాలక సంస్థ కార్యాలయంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. మహిళలకు ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. సప్తగిరి కాలనీలోని ఎస్సీ, బీసీ వెల్ఫేర్ పాఠశాలల విద్యార్థులకు ప్లాస్టిక్ నిషేధం, తడి చెత్త-పొడి చెత్త వేరు చేసే అంశాలపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఇంకా ఈ కార్యక్రమాల్లో కార్యక్రమంలో నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకటస్వామి, ఎస్.ఈ గురువీర, ఈఈ పి.వి. రామన్, అసిస్టెంట్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఆర్.ఓ ఆంజనేయులు, ఏసీపీ శ్రీహరి, టీపీఎస్ నవీన్, సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్, అకౌంటెంట్లు రాజ్‌కుమార్, రవితేజ, మెప్మా టీఎంసీ మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వయంభు శ్రీ ఆదివరాహ స్వామి మాస కళ్యాణ వేడుకలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్‌పూర్ మండలంలోని స్వయంభు శ్రీ ఆదివరాహ స్వామి దేవస్థానంలో మాస కళ్యాణ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం ఉదయం 11:00 గంటల నుంచి మధ్యాహ్నం 12:00 గంటల వరకు మాస కళ్యాణ వేడుకలు జరిగాయి.దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ మాస కల్యాణ మహోత్సవంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు, తులాభార అర్చన, తీర్థప్రసాదాలు పంపిణీ వంటి కార్యక్రమాలు నిర్వహించారు. కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు స్వామి వారి శేష వస్త్రాలు, తులాభార లక్ష్మింతలు, తీర్థప్రసాదాలు అందజేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికులకు సన్మానం

**సూర్య - పెద్దపల్లి రూరల్**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మండలంలోని కొత్తపల్లి గ్రామంలో సర్పంచ్ పేర్క రిబ్కా సంతోష్ ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులకు శాలువ కప్పి సన్మానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పారిశుధ్య కార్మికుల సేవలను ప్రతి ఒక్కరు గుర్తించాలని, ప్రజారోగ్య పరిరక్షణలో వారి కృషి అభినందనీయమని అన్నారు. గ్రామంలో పరిశుభ్రంగా ఉంచడంలో పారిశుధ్య కార్మికుల పాత్ర అత్యంత కీలకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సురేందర్ రావు, ఉప సర్పంచ్ శిలారపు శ్రీనివాస్, వార్డు సభ్యులు మెట్టు రాజేందర్,పేర్క రాజేందర్,కలవేన సతీష్,సురంపల్లి అజయ్, తాటిపాముల స్వరూప నర్సయ్య, కనుకుంట్ల లక్ష్మీ మల్లయ్య,కారోబార్ శ్రీనివాస్ సిబ్బంది ఇజ్రాయిల్, కనకయ్య, రాజయ్య, కొమురయ్య, స్వరూప ఉన్నారు.

## నిరుపేద వధువు వివాహానికి ఆర్థిక సహాయం

**సూర్య-పెద్దపల్లి రూరల్**



లయన్స్ క్లబ్ అఫ్ పెద్దపల్లి పెద్దపల్లి ఆధ్వర్యంలో మూలసాల గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన పులిపాక ప్రియాంక వివాహానికి రూ. 30,000/- రూపాయల ఆర్థిక సహాయం అందించారు.లయన్స్ క్లబ్ అఫ్ పెద్దపల్లి ప్రెసిడెంట్ లయన్ బోడకుంట రాంకిషన్ మాట్లాడుతూ క్లబ్ ఆధ్వర్యంలో క్లబ్ వైస్ ప్రెసిడెంట్ లయన్ జక్కుల సాయిలు మరియు పాస్ట్ ప్రెసిడెంట్ లయన్ వేల్పుల రమేశ్ మరియు భాకం అనుదీప్‌ల సహకారంతో పెద్దపల్లి దస్తావేజు లేఖరుల సంఘం సభ్యుల నుండి ఫండ్ రైజ్ చేసిన అమౌంట్ మరియు లయన్స్ క్లబ్ ఆఫ్ పెద్దపల్లి సభ్యులలోని దాతల నుండి స్వీకరించిన నగదును వివాహానికి అందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అఫ్ పెద్దపల్లి ప్రెసిడెంట్ లయన్ బోడ కుంట రాంకిషన్, పెద్దపల్లి దస్తావేజు లేఖరుల సంక్షేమ సంఘం ప్రెసిడెంట్ లయన్ జక్కుల సాయిలు, సెక్రెటరి లయన్ వేల్పుల రమేశ్, సీనియర్ సభ్యులు ఇఫ్తేఖార్ అహ్మద్, బాకం అనుదీప్, కల్లేపల్లి వినోద్, బత్తుల హరీష్, లియో ప్రెసిడెంట్ లక్కం రమాకాంత్, ములుకుంట్ల రాజేష్ పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని ఆస్పత్రికి తరలించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

**- ఆసుపత్రికి తీసుకువెళ్లిన ట్రాఫిక్ ఎస్ఐ హరిశేఖర్**

**సూర్య-గోదావరిఖని:**



పట్టణంలోని మున్సిపల్ 'టీ' జంక్షన్ చౌరస్తాలో ఆదివారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ ద్విచక్ర వాహనదారుడు గాయపడ్డాడు. మంచిర్యాల నుంచి కరీంనగర్ వైపు వెళ్తున్న యాష్ లారీ, ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. లారీ వెనుక టైర్లు ద్విచక్ర వాహనానికి తాకడంతో ద్విచక్ర వాహనం అదుపుతప్పి పడిపోయింది. దీంతో వాహనంపై ఉన్న వ్యక్తి కుడికాలుపై లారీ టైరు ఎక్కి గాయపరిచినట్లు స్థానికులు తెలిపారు. ఈ సమయంలో అటుగా వెళ్తున్న రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ వెంటనే తన వాహనాన్ని ఆపి గాయపడిన వ్యక్తిని పోలీస్ వాహనంలో ఎక్కించి ఆస్పత్రికి తరలించే ఏర్పాట్లు చేశారు. ట్రాఫిక్ ఎస్ఐ జి.హరిశేఖర్ వెంటనే స్పందించి గాయపడిన వ్యక్తిని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## పారిశుధ్య కార్మికులకు సన్మానం

**- నిత్యావసర సరుకుల పంపిణీ - సర్పంచ్ కప్పల ప్రవీణ్**

**సూర్య - ఎలిగేడు**



ఎలిగేడు మండల కేంద్రంలోని ఎలిగేడు గ్రామపంచాయతీ ఆవరణలో పల్లె ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా పారిశుధ్య కార్మికులను సన్మానించి, వారికి నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ కప్పల ప్రవీణ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కప్పల ప్రవీణ్ మాట్లాడుతూ గ్రామ పరిశుభ్రతకు పారిశుధ్య కార్మికులు చేస్తున్న సేవలు ఎంతో ముఖ్యమని తెలిపారు. వారి సేవలను గుర్తించి వారిని సన్మానించడంతో పాటు నిత్యావసర సరుకులను అందజేశామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నరేష్, (మండల పంచాయతీ అధికారి) కిరణ్, పంచాయతీ కార్యదర్శి అంజలి, వార్డ్ సభ్యులు, పారిశుధ్య కార్మికులు, గ్రామ యువత పాల్గొన్నారు.

## గంగారంలో పరిశుద్ధ కార్మికులను సన్మానించిన గ్రామపంచాయతీ పాలకవర్గం

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని గంగారం గ్రామపంచాయతీ ఆవరణలో స్థానిక సర్పంచ్ రేకుల జ్యోతి రఘు ఆధ్వర్యంలో సఫాయి కార్మికుల ను(MPW) ఘనంగా శాలువాలతో సన్మానం చేశారు. తదనంతరం(MPW) వారికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ రేకుల జ్యోతి రఘు మాట్లాడుతూ పారిశుద్ధ కార్మికుల యొక్క సేవలు వెలకట్టలేనివని, గ్రామపంచాయతీ మరియు గ్రామం పరిశుభ్రంగా ఉండాలంటే వీరు సక్రమంగా పని చేస్తేనే ఉంటాయని, అందుకే సదా గౌరవించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మేడి అశోక్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి షా బొద్దిన్, వార్డు సభ్యులు ఈద సత్యనారాయణ రెడ్డి, బొజ్జ పద్మ, మిర్యాల మల్లేష్, చిక్కుల వంశీ, ముష్కె కుమార్, స్రవంతి కిరణ్, కారోబార్ విట్టం సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ సిబ్బందికి మెడికల్ టెస్టులు

**సూర్య, సెంటినరీ కాలనీ**



ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రామగిరి మండలం పన్నూర్ గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో సర్పంచ్ చిందం మహేష్ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ సిబ్బందికి సన్మాన కార్యక్రమం మరియు మెడికల్ టెస్టులు నిర్వహించారు. ముఖ్య అతిథిగా మండల పంచాయతీ అధికారి మూల సమ్మిరెడ్డి హాజరై వారికి టెస్టులకు సంబంధించిన మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం శారద, ఆశావర్కర్లు శిరీష, సుమలత, గ్రామ పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నూతన పాలకవర్గం....సమస్యలు యాదాతదం....!

**(మొదటి పేజీ తరువాయి)**

పరిష్కారం దిశగా అడుగులు వేస్తాయని భావించిన పుర ప్రజలకు సమస్యలు యాదాతదంగానే కనిపిస్తున్నాయి. జగిత్యాల జిల్లా కేంద్రంలో 50 వార్డులు ఉండగా మున్సిపల్ చైర్ పర్సన్ స్థానాన్ని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకున్నప్పటికీ ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, మాజీ మంత్రి జీవన్ రెడ్డిల మధ్య విభేదాల కారణంగా కౌన్సిలర్లలో సమన్వయ లోపం స్పష్టంగా కనిపిస్తుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ క్రమంలో పట్టణ అభివృద్ధిని మరిచిన నూతన పాలకవర్గంలో ఎవరు ఎవరి వర్గం, ఎవరికి ఎవరు అవసరం అనే చర్చతోనే కాలం వెళ్లదీస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మరోవైపు కౌన్సిలర్లుగా గెలుపొందిన వారిలో కొందరు తమ ప్రత్యర్థులకు సపోర్ట్ చేసిన వారి లిస్టు తయారు చేసుకుని వారిని ఏ విధంగా ఇబ్బందులకు గురిచేయాలని అవకాశం కోసం చూస్తున్నారే తప్ప వార్డు అభివృద్ధిని పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. గత పాలకవర్గం చేయలేని అభివృద్ధి కొత్త పాలక వర్గం చేస్తుందనే నమ్మకం కొందరు కౌన్సిలర్ల వైఖరితో నీరుగారిపోయే పరిస్థితి నెలకొందని పలు వార్డుల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**- పరిష్కారానికి నోచుకోని ప్రధాన సమస్యలు**

జగిత్యాల పట్టణంలోని ప్రధాన సమస్యల్లో యావర్ రోడ్డు విస్తరణ ఒకటి. ఈ సమస్య పరిష్కరిస్తామని ఎంతో మంది ఎమ్మెల్యేలుగా గెలుపొందారు. కాని ఎవ్వరూ పరిష్కరించలేకపోయారు. యావర్ రోడ్డు విస్తరణకు కట్టుబడి ఉన్నాం అని చెప్పడమే తప్ప కార్యాచరణ మాత్రం యేండ్లు గడుస్తున్నా ముందుకు సాగని పరిస్థితి నెలకొంది.కొత్త బస్ స్టాండు సమీపంలో సుమారు వంద కోట్ల రూపాయల ప్రభుత్వ భూమి ఆక్రమించుకున్నారని కొద్ది నెలల క్రితం మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఆధారాలతో సహ ఆరోపించారు. అయితే సంబంధిత స్థలం కబ్జాలో ఉన్న పెట్రోల్ బంకు వ్యాపారి కిబాలా ద్వారా కొనుగోలు చేశామని చెప్పారు. ఈ సంఘటనపై విచారణ జరిపిన అధికారులు సర్వే చేసి రికార్డులు భద్రపరిచి సమస్యను "పెండింగ్" లో ఉంచారు. నూతన పాలకవర్గం బాధ్యతలు చేపట్టిన తర్వాత కిబాలా అంశాన్ని బయటికి తీసి సమస్యను పరిష్కరిస్తారని అందరూ భావించారు. కాని ఈ సమస్యను ప్రస్తావించిన వారు లేకపోవడం గమనార్హంపట్టణంలోని 26 వ వార్డు పరిధిలో మున్సిపల్ పార్క్ ఎదురుగా మున్సిపల్ కాంప్లెక్స్ లో ఫాస్ట్ ఫుడ్ సెంటర్ నిర్వహిస్తున్న ఓ వ్యక్తి రోడ్డును ఆనుకొని అక్రమంగా మరుగుదొడ్డి నిర్మించాడు. ఆ మరుగుదొడ్డిని ఫాస్ట్ ఫుడ్ సెంటర్ లో పని చేసే వర్కర్లు వినియోగిస్తుంటారు. కాగా ఆ రోడ్డు ద్వారా వెళ్లే వారు మరుగుదొడ్డి నుండి వచ్చే దుర్గంధం కారణంగా తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. అంతే కాకుండా ఫాస్ట్ ఫుడ్ వ్యర్థాలతో ఆ ప్రాంతం నిత్యం కంపు కొడుతుంది. ఎన్నో రోజులుగా ఈ సమస్య ఉన్నప్పటికీ కొత్త కౌన్సిలర్ ఈ సమస్య పరిష్కరిస్తారని వేచి చూసిన ప్రజలకు నిరాశే మిగిలింది. ఇంకా అంతర్గత రోడ్లు, డ్రైనేజీలు, పలు వార్డుల్లో త్రాగు నీటి ఇబ్బందులు, ఇలా చెప్పుకుంటూ పోతే పాలకవర్గమే మారింది సమస్యలు యాదావిధిగా కొనసాగుతున్నాయి అని పట్టణ ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. రాబోయే రోజుల్లో అయినా పట్టణ ప్రధాన సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా పాలకవర్గం చొరవ చూపాలని ప్రజలు కోరుతున్నారు.

# రైతు సమ్మిరెడ్డి దీక్షకు అనూహ్య స్పందన

**సూర్య, హుజురాబాద్**

అసంఘటితమైన రైతులను వాగ్దానాలతో ఆకట్టుకొని తర్వాత మోసం చేసిన ఏం కాదు అనే ప్రభుత్వాల ధోరణిని రైతు, ప్రజా సంఘాల నాయకుడు ముచ్చ సమ్మిరెడ్డి చేపట్టిన దీక్షకు ప్రజల్లో, నేతల్లో ఆలోచనలు, మార్పు రావడంతో రైతు సమస్యలపై దీక్ష తర్వాత నేతల్లో ఐక్యత పెరిగింది. ఈనెల 14న రైతు సమస్యలను తీర్చాలంటూ రైతు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నాయకుడు ముచ్చ సమ్మిరెడ్డి చేపట్టిన దీక్షకు రాజకీయాలకతీతంగా అన్ని పార్టీల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు మద్దతు పలకడంతో ప్రజల్లో, అధికారుల్లో అనూహ్య స్పందన లభించింది. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తానని, పెట్టుబడి సాయం రైతు భరోసాను కల్పిస్తామని, రైతులకు ఎరువుల కొరత లేకుండా చేస్తామని, మద్దతు ధర కల్పిస్తామని చెప్పినప్పటికీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ మాట మరిచిపోవడంతో రైతులు వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభంలో పడింది. దీంతో రైతు పరిస్థితి తీవ్ర దయనీయ స్థితిలో ఉండడంతో రైతు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లి పరిష్కార మార్గాన్ని వెతికే క్రమంలో నిరవధిక దీక్ష రైతు ప్రజా సంఘాల జేఏసీ ముందుకు తీసుకొని వచ్చింది. హుజురాబాద్ మండలం దమ్మక్కపేట గ్రామానికి చెందిన ముచ్చ సమ్మిరెడ్డి నిరవధిక దీక్షకు సిద్ధం కాగా రైతు జేఏసీ నాయకులు పోలాడి రామారావు, మర్రి వెంకటస్వామి, గూడూరు స్వామి రెడ్డి, పోరెడ్డి కిషన్ రెడ్డి, రామ్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, మహేందర్ రెడ్డి, ఎడవెల్లి కొండల్ రెడ్డి, కంకణాల సరోజన ఇంద్రసేనారెడ్డి, శ్యాంసుందర్, రమణారెడ్డి, భాస్కర్, జనార్దన్, బండ శ్రీనివాస్, ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా నాయకులు అంబటి జోజి రెడ్డి, మిల్కూరి వాసుదేవ రెడ్డి, తునికి సమ్మయ్య లాంటి అనేక మంది నాయకులు, ప్రజాసంఘాల నాయకులు మద్దతుతో దీక్ష ప్రారంభించారు. శనివారం ప్రారంభించిన దీక్షతో రైతు సమస్య పట్ల తీవ్రమైన చర్చ జరిగింది. రైతులు ఇబ్బంది పడుతున్నారు అనే విషయాన్ని మరోసారి స్పష్టం కావడంతో ప్రభుత్వంలో, అధికారుల్లో కొంత చలనం వచ్చిందని చెప్పవచ్చు. రైతు సమస్యలను అశ్రద్ధ చేస్తే నిరసన దీక్షలతో పాటు ఉద్యమాలు కూడా ప్రారంభమవుతాయని ప్రభుత్వానికి చెప్పినట్లు అయింది.

**- రైతును అశ్రద్ధ చేయరాదు...**

దేశానికి అన్నం పెట్టే రైతు సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేయరాదని, ఇప్పటికైనా ప్రభుత్వం రైతు సమస్యల పరిష్కారం అశ్రద్ధ చేయరాదని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా అధ్యక్షులు అంబటి జోజి రెడ్డి అన్నారు.



**- కాంగ్రెస్ హయాంలో రైతులకు అన్యాయం...**

కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రైతులకు తీవ్ర అన్యాయం జరిగిందని, వ్యవసాయ రంగం సంక్షోభంలో ఉందని, ఇప్పటికైనా రైతులను ఆదుకోవాలని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్ అన్నారు.

**- దీక్ష విరమణ...**

రైతు భరోసా ఇవ్వడంలో ప్రభుత్వం చూపుతున్న నిర్లక్ష్యంను నిరసిస్తూ రైతు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన నిరవధిక దీక్షను ఆదివారం రైతు జేఏసీ జాతీయ అధ్యక్షులు పోలాడి రామారావు, ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర నాయకులు తునికి సమ్మయ్య, రైతు నాయకుడు ముచ్చ సమ్మిరెడ్డికి నిమ్మరసం ఇవ్వడంతో దీక్ష ముగిసింది. దీక్షతో ప్రభుత్వంలో చలనం రావడం సంతోషకరమని పలువురు రైతు సంఘాల నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో కాశిరెడ్డి మహేందర్ రెడ్డి, చోటేమియా, ఎడవల్లి కొండల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాన్షీరాం జయంతి వేడుకలు

**సూర్య, హుజురాబాద్.**



బహుజన నేతకాన్షీరామ్ 92వ జయంతి వేడుకలు ఆదివారం హుజురాబాద్ పట్టణ శివారులోని సిర్సపల్లి క్రాస్ రోడ్ వద్ద ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ రెంటాల సుహాసిని మాట్లాడుతూ... అంబేద్కర్ ఆలోచన విధానాన్ని పాటించి అమలు చేసిన గొప్ప మేధావి కాన్షిరాశీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, మున్సిపల్ కౌన్సిలర్లు ఇల్లందుల సమ్మయ్య, బొరగాల మొగిలి, ఎండి. కాలిక్ హుస్సేన్ ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు రుద్రారపు రామచంద్రం, ఆకినపల్లి శిరీష ప్రవీణ్, డాక్టర్ తడికమళ్ళ శేఖర్, వేల్పుల రత్నం, కనకం వెంకటస్వామి, రాశీ రాజేశ్వర్, మేకల రవీందర్, ఎర్ర శ్రీధర్, మట్టెడ ప్రకాష్, సందేల వెంకన్న, మేకల మల్లేష్, కండె తిరుపతి , మిడిదొడ్డి సంపత్, ఎర్ర రాజు, గడిపే సహోదర్, బొడిగె మల్లయ్య, అంబాల రవీందర్ , మొలుగూరి కొమరయ్య, రుద్రారపు కుమార్ తదితరులు పాల్గొన్నారు

## పారిశుద్ధ కార్మికులను సన్మానించిన పాలకవర్గం

**సూర్య, రామడుగు**



రామడుగు మండలం పందికుంట పల్లి గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఆదివారం గ్రామ సర్పంచ్ దయ్యాల లత వీరమల్లు ఉప సర్పంచ్ వీర్ల వినోద్ చేతుల మీదుగా గ్రామపంచాయతీ పారిశుద్ధ కార్మికులను శాలువాలతో ఘనంగా సన్మానించి దుస్తులు సేఫ్టీ కిట్టులను అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దయ్యాల లతా వీరమల్లు ఉపసర్పంచ్ వీర్ల వినోద్ వార్డు సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## "ఆపరేషన్ క్రాక్‌డౌన్"లో భారీ సైబర్ ముఠా గుట్టురట్టు

**(మొదటి పేజీ తరువాయి)**

నమోదైన పలు సైబర్ మోసం కేసుల్లో కూడా ప్రమేయం ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. నిందితుల వద్ద నుంచి బ్యాంక్ కిట్లు, కీలక పత్రాలు మరియు ఇతర సాక్ష్యాలను స్వాధీనం చేసుకుని కోర్టులో హాజరుపరిచారు. కేసుపై మరింత దర్యాప్తు కొనసాగుతోంది.ఈ అంతర్రాష్ట్ర ముఠాను పట్టుకోవడంలో కృషి చేసిన టౌన్ ఏసీపీ వెంకటస్వామి, టూ టౌన్ ఇన్స్పెక్టర్ సృజన్ రెడ్డి, ఎస్సైలు శ్రీనాథ్, పోచయ్య, సైబర్ క్రైమ్ ఎస్సై అనిల్, కానిస్టేబుల్ అనిల్, సైబర్ క్రైమ్ సిబ్బంది వసీం, ఖాజా పాషా, రవి, వెంకటేష్, హెడ్ కానిస్టేబుళ్లు కృష్ణారెడ్డి, శ్రీనివాస్, శంకర్, లక్ష్మణ్, కానిస్టేబుళ్లు సాయి కృష్ణ, అభినవ్‌లను పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం అభినందించారు.తెలియని వ్యక్తులకు తమ బ్యాంక్ ఖాతాలు ఇవ్వడం, ఇతరుల కోసం ఖాతాలు తెరవడం లేదా ఏటీఎం కార్డులు, సిమ్ కార్డులు అప్పగించడం చట్టరీత్యా నేరమని, అలా చేస్తే సైబర్ నేరాల్లో భాగస్వాములవుతారని కరీంనగర్ పోలీసులు హెచ్చరించారు.

## ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

**సూర్య-గోదావరిఖని**



రంజాన్ పవిత్ర మాసం సందర్భంగా పట్టణం లోని పాత మున్సిపల్ ఆఫీసు మైదానంలో ఆదివారం నిర్వహించిన దావత్-ఇ-ఇఫ్తార్ విందు కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా జరిగింది. రామగుండం శాసన సభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ముఖ్య అతిథిగా హాజరై ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ రంజాన్ మాసం త్యాగం, కరుణ, సహనం, పరస్పర గౌరవానికి ప్రతీక అని గుర్తు చేశారు. సమాజంలో అన్ని వర్గాల ప్రజలు ఐక్యంగా జీవించేందుకు ఈ పవిత్ర మాసం స్ఫూర్తి ఇవ్వాలని అన్నారు. రంజాన్ మాసం సందర్భంగా శాంతి, సౌభ్రాతృత్వం మరింత బలపడాలని ఆకాంక్షిస్తూ ముస్లిం సోదర సోదరీమణులందరికీ ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ పవిత్ర మాసం ప్రతి ఒక్కరి జీవితాల్లో శాంతి, సుఖసంతోషాలు నింపాలని ఆయన ఆకాంక్షించారు. ఇంకా ఈ కార్యక్రమంలో నగర మేయర్ మహంకాళి స్వామి, డిప్యూటీ మేయర్ పాతపల్లి ఎల్లయ్య తో పాటు పలువురు కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రంజాన్ మాసం ఆధ్యాత్మికతను ప్రతిబింబించే విధంగా ముస్లిం సోదరులతో కలిసి ఉపవాస విరమణ చేసి ఇఫ్తార్ విందులో భాగస్వామ్యమయ్యారు.

## సబ్బండ వర్ణాల సంక్షేమమే ధ్యేయం..

**- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**- వేములవాడలో శివాజీ భవన నిర్మాణానికి 'విప్' శ్రీకారం**

**సూర్య, వేములవాడ**



వేములవాడ మున్సిపల్ పరిధిలోని అయ్యోరు పల్లి వద్ద ఆదివారం ఆధ్యాత్మిక, సామాజిక సేవల సమాహారంగా 'శివాజీ భవన్' నిర్మాణ పనులకు అంకురార్పణ జరిగింది. ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై భూమి పూజ నిర్వహించి, పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరే క్షత్రియ సంఘం ఆధ్వర్యంలో రాజన్న భక్తుల కోసం నిత్యాన్నదాన కార్యక్రమాన్ని చేపట్టాలనే ఉద్దేశంతో ఈ భవనాన్ని నిర్మించడం అభినందనీయమన్నారు. నియోజకవర్గంలోని సుమారు 54 కుల సంఘాలను గుర్తించి, ఒక్కో భవనానికి రూ. 5 లక్షల చొప్పున వెచ్చిస్తూ కులాల అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. కులమతాలకు అతీతంగా పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ఆరే క్షత్రియ కులస్తులు వెంటనే కమిటీని ఏర్పాటు చేసుకుని, ఈ భవనాన్ని వీలైనంత త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆరే క్షత్రియ సంఘం ప్రతినిధులు, స్థానిక నాయకులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# క్వారీలో విషాదం...



**- బండరాళ్లు దోర్లి ప్రోక్లైన్ ఆపరేటర్ మృతి**

**- పెద్దాపూర్ గ్రామ శివారులోని శ్రీ వెంకటేశ్వర స్టోన్ క్రషర్ క్వారీలో ప్రమాదం**

**- మృతిపై బంధువుల అనుమానాలు, సమగ్ర విచారణ కోరుతున్న కుటుంబ సభ్యులు**

**సూర్య జూలపల్లి**

పెద్దాపూర్ గ్రామ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర స్టోన్ క్రషర్ క్వారీలో ఆదివారం విషాదకర ఘటన చోటుచేసుకుంది. క్వారీలో ప్రోక్లైన్ ఆపరేటర్గా పనిచేస్తున్న తోట రాజశేఖర్ రెడ్డి (35) ప్రమాదవశాత్తు మృతి చెందాడు.పోలీసుల సమాచారం ప్రకారం క్వారీలో ప్రమాదవశాత్తు పైభాగంలో నుండి బండరాళ్లు ఒక్కసారిగా దోర్లి కిందికి రాజశేఖర్ రెడ్డి పై పడగా తలకు,శరీర భాగాలకు తీవ్ర గాయాలు కాగా క్వారీలో పని చేసే రాంసింగ్ వెంటనే యజమానికి ఫోన్ చేసి సమాచారం అందించగ గాయపడిన రాజశేఖర్ రెడ్డిని చికిత్స కోసం యజమాని బొలెరో వాహనంలో కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకు వస్తున్నామని క్వారీ యజమాని కొడుకు చందన్ కుమార్, మృతుని భార్య శైలజకు ఫోన్ చేసి సమాచారం అందించగ .ఆమె ఆసుపత్రికి చేరుకోగానే భర్త మృతి వార్త విని రోదిస్తూ వినిపించినట్లు సమాచారం మృతుని భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.ఈ ఘటనపై మృతుని బంధువులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ప్రోక్లైన్ ఆపరేటర్గా పనిచేసే వ్యక్తికి బండరాళ్ల పైకి ఎక్కి పనిచేసే అవసరం ఉండదని గాయ పడిన వ్యక్తిని తీసుకొచ్చిన బొలెరో వాహనంలో కానీ , మృతుని శరీర భాగాల పైనఒక్క రక్తపు చుక్క కూడా కనిపించలేదని, శవాన్ని క్లీన్ చేసి మరణించిన తర్వాతే ఆసుపత్రికి తీసుకువచ్చారనే అనుమానం వ్యక్తం చేస్తున్నారు.ఈ నేపథ్యంలో ఘటనపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి నిజాలు వెలుగులోకి తేవాలని మృతుని కుటుంబ సభ్యులు, బంధువులు డిమాండ్ చేస్తున్నారు.గతంలో కూడా క్వారీ యజమాన్యం భద్రత ప్రమాణాలు పాటించకుండా పనులు చేయించగా ప్రమాదవశాత్తు చనిపోయిన సంఘటనలు ఉన్నాయని, ఇతర రాష్ట్ర కార్మికులు కావడంతో కొద్దిపాటి నష్టపరిహారం ఇచ్చి చేతులు దులుపుకున్నారాని ,మృతుని కుటుంబానికి యాజమాన్యం 50 లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని పెద్దాపూర్ గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.క్వారీలలో కార్మికుల భద్రతపై సరైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## నూకంబికా అమ్మవారి జాతరకు ప్రత్యేక ఏర్పాట్లు

**-విద్యుత్ దీపాలు ప్రారంభించిన మనాలి ఠాకూర్**

**సూర్య-గోదావరిఖని:**



రామగుండం నియోజకవర్గం అంతర్గాం మండలంలోని ప్రసిద్ధ నూకంబికా అమ్మవారి జాతర సందర్భంగా ఆలయ పరిసర ప్రాంతాల్లో భక్తుల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. జాతరకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివస్తున్న నేపథ్యంలో వారి సౌకర్యార్థం ఆలయ ప్రాంగణంలో అయిమస్ లైట్లు ఏర్పాటు చేశారు. ఈ విద్యుత్ దీపాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ సతీమణి మనాలి ఠాకూర్ పాల్గొని లైట్లను ప్రారంభించారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి నూకంబికా అమ్మవారిని దర్శించుకుని ఆశీస్సులు పొందారు.
ఈ సందర్భంగా మనాలి రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ జాతరకు వచ్చే ప్రతి భక్తుడికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించేందుకు స్థానిక నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. భక్తులకు తాగునీరు, విద్యుత్, రాకపోకలకు సరైన ఏర్పాట్లు చేయాలని కూడా సూచించారు.

## గ్రామపంచాయతీ సిబ్బందికి శాలువతో సన్మానం..

**సూర్య బోయినపల్లి**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలతో కార్యక్రమంలో భాగంగా బోయినపల్లి మండలం తడగోండ గ్రామపంచాయతీ సిబ్బందికి ఏఎన్ఎం వసంత ఆధ్వర్యంలో ఆరోగ్య పరీక్షలు నిర్వహించగా సర్పంచ్ ఉయ్యాల శ్రీనివాస్ గౌడ్, ఉపసర్పంచ్ చేపూరి వెంకటేష్ ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించరూ. అనంతరం వారు మాట్లాడుతూ ఎండ తీవ్రత పెరుగుతున్నందున ప్రజలు మధ్యాహ్న సమయంలో బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకొని అధికంగా నిమ్మరసం, కొబ్బరిబోండం మజ్జిగ వంటివి సేవించాలని సూచించారు .ఈ కార్యక్రమంలో కార్యదర్శి సుమలత ,వార్డు సభ్యులు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు ఉన్నారు.



## విద్యుత్తు సరఫరాకు ఇబ్బందు లేకుండా చర్యలు

**- హైటెన్షన్ వైర్ల కింద చెట్ల కొమ్మలు తొలగించిన జిపి సిబ్బంది..**

**- తిరుమలాపూర్ సర్పంచ్ మోడీ రవీందర్..**

**సూర్య రామడుగు**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన 99 రోజుల ప్రణాళిక లో భాగంగాఆదివారం గ్రామ పంచాయతీ కార్యాలయం లో స్థానిక సర్పంచ్ మోడీ రవీందర్ ఆధ్వర్యంలో పంచాయతీ సిబ్బంది ని శాలువాలతో సన్మానించి వారికి నిత్యవసర వస్తువులు అందించారు. తిరుమలాపూర్ గ్రామంలోని దళిత కాలనీ నివాస గృహాలపై వేయబడిన 33.11 కెవి చిన్నపాటి గాలి వీస్తున్న చెట్లపైకి విద్యుత్ తరంగాలు కలిగి మంటలు చేలరేగుతుండడంతో స్థానిక సర్పంచ్ మోడీ రవీందర్ కు సమాచారం అందించడంతో వెంటనే వాటిని నివారించడంలో భాగంగా గ్రామ పంచాయితీ సిబ్బంది చెట్లను నరికి అడ్డు తొలగించారు. ప్రమాదకర తీగల తొలగింపు కోసం ఇటీవల గ్రామ పంచాయతీ ముందు 98 కిలోమీటర్ వరద కాలువ గట్టుపై వినూత్న ధర్నా వంటావార్పు కార్యక్రమాలు చేపట్టారు. తాత్కాలికంగా గ్రామ సర్పంచ్ మోడీ రవీందర్ చెట్ల కొమ్మలు తొలగించి విద్యుత్ సరఫరాకు ఇబ్బందులు లేకుండా సిబ్బందిచే పనులు చేయించారు. ఈకార్య క్రమంలో ఉప సర్పంచ్ కట్ల రాములువార్డు సభ్యులు పాదం రాజయ్య పెంచాల అంజిపాదం ఉమ-వెంకటేష్ పంచాయతీ కార్యదర్శి సూర్య ప్రకాష్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## క్రీడల్లో యువత రాణించాలి

**- వాలీబాల్ క్రీడాకారులకు దుస్తులు అందుజేత**

**-ఎన్నారై వెంకటేష్**

**సూర్య కోనరావుపేట**

యువత క్రీడలో రాణించినప్పుడే చెడు వ్యసనాలకు దూరంగా ఉంటారని ప్రముఖ ఎన్నారై అంబోజ వెంకటేష్ సూచించారు. ఆదివారం మండలంలోని సుద్దాల గ్రామంలో మాన్యశ్రీ కాన్షిరాం జయంతి సందర్భంగా వాలీబాల్ జట్టుకు క్రీ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహనీయుడు కాన్సిరం ఆశయాలను అనుసరించాలని, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం పోరాటం చేసిన మహానుభావుడన్నారు. గ్రామీణ ప్రాంతాలు క్రీడాకారులకు కొదవలేదని, వారి ప్రతిభను వెలికి తీస్తే దేశ గౌరవాన్ని ప్రపంచ నలుమూలల చాటుతారని ఆకాంక్షించారు. మొదట కాన్షిరాం విగ్రహానికి పురమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం క్రీడాకారులకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ప్రజారోగ్య పరిరక్షణలో పారిశుద్ధ్య కార్మికుల సేవలు అభినందనీయం

**- సర్పంచ్ తాడిచెట్టి చామంతి శ్రీకాంత్**

**సూర్య - పెద్దపల్లి రూరల్**



ప్రజారోగ్య పరిరక్షణలో పారిశుద్ధ్య కార్మికుల సేవలు అభినందనీయమని సర్పంచ్ తాడిచెట్టి చామంతి శ్రీకాంత్ కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మండలంలోని రాఘవాపూర్ గ్రామంలో సర్పంచ్ ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులకు శాలువ కప్పి సన్మానం చేశారు. అనంతరం పి పి ఈ కిట్లు పంపిణి చేసి, ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పారిశుధ్య కార్మికుల సేవలను ప్రతి ఒక్కరు గుర్తించాలని అన్నారు . గ్రామంలో పరిశుభ్రంగా ఉంచడంలో పారిశుధ్య కార్మికులు కృషి ఎనలేనివని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి భాను ప్రసాద్, ఉప సర్పంచ్ కోడపత్రి వినోద్, వార్డు సభ్యులు కోనేటి సదయ్య బూదారపు నర్మద, బొడ్డు రాధ, కల్లేపల్లి అశోక్ , బొడ్డుపల్లి కుమార్ , చక్రపు రాకేష్ గుంటి రమేష్ , అడప రాజేందర్, అంగన్వాడీ టీచర్ రజిని సిబ్బంది పాల్గొన్నారు.

## కనపర్తిలో పారిశుద్ధ్య కార్మికులకు ఘన సన్మానం

**సూర్య, వీణవంక**




మండలంలోని కనపర్తి గ్రామంలో '99 రోజుల ప్రణాళిక' కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. గ్రామ శుభ్రత కోసం నిరంతరం శ్రమిస్తున్న పారిశుద్ధ్య కార్మికులను ఈ సందర్భంగా గ్రామ ప్రజాప్రతినిధులు, నాయకులు ఘనంగా సన్మానించారు. గ్రామ సర్పంచ్ మహాకాల ఉమ – శ్యాంసుందర్ రెడ్డి, ఉప సర్పంచ్ పర్లపెల్లి బొందయ్య, వార్డు సభ్యుడు పర్లపెల్లి తిరుపతి, మాజీ సర్పంచ్ కొల్లి ప్రకాష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుతున్న కార్మికుల సేవలను గుర్తించి వారిని శాలువాలతో సన్మానించారు. కార్మికులకు వారి విధుల్లో అవసరమయ్యే పరికరాలను, ఇతర నిత్యావసర వస్తువులను అందజేశారు. గ్రామ అభివృద్ధిలో పారిశుద్ధ్య కార్మికుల పాత్ర కీలకమని, వారి సంక్షేమానికి ఎల్లప్పుడూ కృషి చేస్తామని నాయకులు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## అభివృద్ధి చూసే కాంగ్రెస్ పార్టీ లో చేరికలు

**-చొప్పదండి శాసనసభ్యుడు మేడిపల్లి సత్యం**

**సూర్య గంగాధర**




తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. గంగాధర మండలం వెంకంపల్లి గ్రామ ఉపసర్పంచ్, టిఆర్పి పార్టీ నాయకుడు పిట్టల కమలాకర్ ఆదివారం ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. మధురానగర్ లోని ప్రజా కార్యాలయంలో కమలాకర్ కు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్టీ కోసం పనిచేసే కార్యకర్తలకు తగిన గుర్తింపు ఉంటుందని పేర్కొన్నారు. నాయకులు, కార్యకర్తలు పార్టీ సంక్షేమ పథకాలు, అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకువెళ్లి ప్రచారం చేయాలని సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, సర్పంచ్ గుండవేణి లావణ్య- తిరుపతి, నాయకులు దోర్నాల శ్రీనివాస్ రెడ్డి, అంబటి రమేష్ , కడారి మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి అధికారుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

## -లేదంటే సమ్మె తప్పదని హెచ్చరిక

**సూర్య-గోదావరిఖని**




సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ లో పనిచేస్తున్న అధికారుల సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే ఆందోళన కార్యక్రమాలను మరింత ఉధృతం చేస్తామని సింగరేణి అధికారుల సంఘం అధినాయకులు హెచ్చరించారు. ఈ మేరకు ఆదివారం సింగరేణి అధికారుల సంఘం కేంద్ర సమావేశం ఇక్కడి ఇల్లందు క్లబ్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం సెంట్రల్ కమిటీ అధ్యక్షుడు తాళ్లపల్లి లక్ష్మీపతి గౌడ్, జనరల్ సెక్రటరీ పెద్ది నర్సింహులు, వైస్ ప్రెసిడెంట్ పొనుగోటి శ్రీనివాస్, ట్రెజరర్ ఈ.నరేష్ మాట్లాడుతూ సింగరేణి అధికారుల సమస్యల పరిష్కారంపై సమావేశంలో విస్తృతంగా చర్చించామని తెలిపారు. సింగరేణి అధికారులు తమ కుటుంబం, వ్యక్తిగత జీవితాన్ని పక్కనబెట్టి సంస్థ అభివృద్ధికే ప్రాధాన్యం ఇస్తూ ఎండలో, చలిలో, దుమ్ములో కష్టపడి పనిచేయడం జరుగుతుందని చెప్పుకొచ్చారు. అయినప్పటికీ వారికి రావలసిన అనేక ప్రయోజనాలు అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కోల్ ఇండియా లిమిటెడ్ (సిఐఎల్)లో అమలు చేస్తున్న పలు ప్రయోజనాలు సింగరేణి అధికారులకు వర్తింపచేయడం లేదని అన్నారు. ముఖ్యంగా 2026 జనవరి నుంచి అమలు కావాల్సిన పే అప్‌గ్రేడేషన్‌పై ఇప్పటివరకు ప్రక్రియ ప్రారంభి ంచలేదని, ప్రతిభ ఆధారిత చెల్లింపు అయిన పీఆర్‌పీ 2021-22 వరకు చెల్లించగా, 2022-23, 2023-24 ఆర్థిక సంవత్సరాలకు సంబంధి ంచిన చెల్లింపులు ఇప్పటికీ పెండింగ్‌లో ఉన్నా యని తెలిపారు. ఈ ఫైళ్లు తెలంగాణ ప్రభుత్వ వద్ద సర్క్యులేషన్‌లో ఉన్నాయని చెప్పారు. అదే విధంగా టిఏ-డిఏ నిబంధనల సవరణ, సెల్‌ఫోన్, స్పెక్టకిల్స్ రీయింబర్స్‌మెంట్ వంటి ప్రయోజనాలు కూడా సింగరేణిలో అమలు చేయడం లేదని తెలిపారు. కోల్ ఇండియాలో అమలు చేసిన పదోన్నతి ఉత్తర్వులు కూడా ఇక్కడ అమలు కావడం లేదని విమర్శించారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత విద్యుత్, ఐఐటి/ఐఐఎం ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి పథకాలు సింగరేణి అధికారులకు వర్తింపజేయడం లేదని తెలిపారు. క్రమశిక్షణా చర్యల ప్రక్రియ కూడా సరైన విధంగా జరగకపోవడంతో అధికారులు ఇబ్బందులు పడుతున్నారని, అనేక పదోన్నతి సమస్యలు ఇంకా పరిష్కారం కాలేదని తెలిపారు. ఈ సమస్యల పరిష్కారం కోసం పలుమార్లు సింగరేణి యాజమాన్యాన్ని, మంత్రులను, ఎమ్మెల్యేలను కలిసి విజ్ఞప్తి చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యల పరిష్కారం కోసం గతంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసనలు తెలిపామని, రిలే నిరాహార దీక్షలు కూడా చేపట్టాలని నోటీసు ఇచ్చామని చెప్పారు. యాజమాన్యం హామీ ఇవ్వడంతో ఆందోళనలు వాయిదా వేసినప్పటికీ ఇప్పటివరకు సమస్యలు పరిష్కారం కాలేదని, ఇప్పటికైనా యాజమాన్యం స్పందించి సమస్యలు పరిష్కరించాలని కోరారు. లేదంటే ఈనెల 16న సమ్మె నోటీసు ఇచ్చి, మార్చి 31లోపు ఎప్పుడైనా సమ్మెకు దిగుతామని హెచ్చరించారు. ఇంకా సమావేశంలో అన్ని ఏరియాల వైస్ ప్రెసిడెంట్లు, అధికారులు పాల్గొన్నారు.

# ప్రజారోగ్య పరిరక్షణలో పారిశుద్ధ్య కార్మికుల సేవలు అభినందనీయం

## - సర్పంచ్ తాడిచెట్టి చామంతి శ్రీకాంత్

**సూర్య - పెద్దపల్లి రూరల్**



ప్రజారోగ్య పరిరక్షణలో పారిశుద్ధ్య కార్మికుల సేవలు అభినందనీయమని సర్పంచ్ తాడిచెట్టి చామంతి శ్రీకాంత్ కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మండలంలోని రాఘవాపూర్ గ్రామంలో సర్పంచ్ ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులకు శాలువ కప్పి సన్మానం చేశారు. అనంతరం పి పి ఈ కిట్లు పంపిణి చేసి, ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పారిశుధ్య కార్మికుల సేవలను ప్రతి ఒక్కరు గుర్తించాలని అన్నారు . గ్రామంలో పరిశుభ్రంగా ఉంచడంలో పారిశుధ్య కార్మికులు కృషి ఎనలేనివని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి భాను ప్రసాద్, ఉప సర్పంచ్ కోడపత్రి వినోద్, వార్డు సభ్యులు కోనేటి సదయ్య బూదారపు నర్మద, బొడ్డు రాధ, కల్లేపల్లి అశోక్ , బొడ్డుపల్లి కుమార్ , చక్రపు రాకేష్ గుంటి రమేష్ , అడప రాజేందర్, అంగన్వాడీ టీచర్ రజిని సిబ్బంది పాల్గొన్నారు.

# కరీంనగర్ మహిళకు 'అమృత్ మిత్ర మహోత్సవం'లో పాల్గొనే అవకాశం

**సూర్య కరీంనగర్**




కేంద్ర ప్రభుత్వ అటల్ మిషన్ ఫర్ రీజువెనేషన్ అండ్ అర్బన్ ట్రాన్స్ఫర్మేషన్ (అమృత్) పథకం కింద న్యూఢిల్లీ భారత మండపంలో ఈ నెల 13న నిర్వహించిన అమృత్ మిత్ర మహోత్సవం కార్యక్రమంలో కరీంనగర్ నగర పాలక సంస్థ పరిధిలోని జ్యోతి నగర్‌కు చెందిన స్వశక్తి మహిళ దయ్యాల హరిత శ్యామ్ యాదవ్ పాల్గొన్నారు. 63వ డివిజన్‌లోని శ్రీ చైతన్య స్వశక్తి సంఘ సభ్యురాలైన హరిత, అమృత్ మిత్రగా ఎంపికై జ్యోతి నగర్ వాటర్ ట్యాంక్ నిర్వహణ విభాగంలో సేవలందిస్తున్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాల నుంచి అమృత్ మిత్రలు పాల్గొన్న ఈ కార్యక్రమానికి తెలంగాణ లోని ఐదు మున్సిపల్ కార్పొరేషన్ల నుంచి ఐదుగురు స్వశక్తి మహిళలను నామినేట్ చేయగా, అందులో కరీంనగర్‌కు చెందిన హరితకు అవకాశం లభించడం విశేషం. ఈ కార్యక్రమంలో రామగుండం నుంచి బి. అనిత, మహబూబ్‌నగర్ నుంచి చిట్టెమ్మ, ఖమ్మం నుంచి ఎల్. ఝాన్సీ రాణి, జీడబ్ల్యూఎంసీ నుంచి చిట్యాల శ్రీలత కూడా పాల్గొన్నారు. అమృత్ పథకం కింద పనిచేస్తున్న ఈ మహిళలు తొలిసారిగా విమానంలో ఢిల్లీకి వెళ్లి కార్యక్రమంలో పాల్గొనడం తమ జీవితంలో మరచిపోలేని అనుభూతిగా పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని కల్పించిన శ్రీ చైతన్య పొదుపు సంఘం రాష్ట్ర ఇంచార్జి డ సీఈఓ మంజుల, మేయర్, మున్సిపల్ కమిషనర్,మెప్మా అధికారులకు హరిత కృతజ్ఞతలు తెలిపారు.

# శ్రీ జగత్ మునీశ్వర స్వామి ఆలయంలో అష్టోత్తర శత కుండ శత రుద్ర మహా యాగం

## - హాజరైన ఎమ్మెల్యే విజయ రమణ రావు, మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని పాండవుల గుట్టపై గల శ్రీ జగత్ మునీశ్వర స్వామి ఆలయంలో అష్టోత్తర శతకుండ సహిత శత రుద్ర మహా యాగం మరియు వేద పాఠశాల రజితోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆశ్రమ పీఠాధిపతి శ్రీ బసవత్తుల రాజమౌళి చారి ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మరియు మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆశ్రమ పీఠాధిపతి బసవత్తుల రాజమౌళి చారి ఎమ్మెల్యే విజయ రమణారావును మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ ను శాలువాతో సన్మానించి ఆశ్రమ జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా ఆశ్రమ పీఠాధిపతి మాట్లాడుతూ ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో, పాడిపంటలతో, ఎల్లప్పుడు భక్తి ప్రపత్తులతో, సత్ మార్గంలో నడుచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గా జన వేణ సదయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, వైస్ చైర్మన్ సబ్బని రాయమల్లు,శ్రీరాంపూర్ సర్పంచ్ బంగారి రమేష్, ఉప సర్పంచ్ గోలి సుధాకర్, సర్పంచులు ఆ రెల్లి రమేష్, జిన్నా రామచంద్రారెడ్డి, మాజీ జెడ్పిటిసి లంక సదయ్య, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి మునీర్, మాజీ సర్పంచ్ మాదాసి సతీష్, మండల కాంగ్రెస్ యూత్ పార్టీ అధ్యక్షుడు సున్నాయి టెంకం శివరామకృష్ణ మరియు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా పోచమ్మ బోనాలు

**సూర్య చొప్పదండి**



మండలంలోని గుమ్లాపూర్ గ్రామంలో ఆదివారం గౌడ కులస్థుల ఆధ్వర్యంలో ఎల్లమ్మ పట్నాల ఉత్సవాల్లో భాగంగా పోచమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు. మహిళలు బోనం ఎత్తుకొని డప్పు చప్పుల , డీజే పాటల మధ్య శివసత్తుల పూనకాలితో గ్రామవీధుల గుండా తరలి వెళ్తుండగా పెద్దలు ,పిల్లలు నృత్యం చేస్తూ సందడి చేశారు. పోచమ్మ తల్లి గుడికి చేరుకొని బోనాన్ని నైవేద్యంగా సమర్పించి మొక్కలు చెల్లించారు. పోచమ్మ ఆశీస్సులు గౌడ కులస్తులపై, గ్రామ ప్రజలపై ఎల్లవేళలా ఉండాలని వేడుకున్నామన్నారు. జరగబోవు సిద్ధోగ మహోత్సవానికి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు పెరమండ్ల రాజా గౌడ్, ఉపాధ్యక్షులు బోడిగే రాజేశం గౌడ్, కార్యదర్శి పెరుమాండ్ల కనకయ్య గౌడ్, బీసావేణి రాజశేఖర్ గౌడ్, బొడిగ మల్లేశం గౌడ్, బీసావేణి పర్శరాములు గౌడ్, మహేష్ గౌడ్ , యూత్ ప్రెసిడెంట్ పెరుమాండ్ల పర్శరాములు గౌడ్ ,బుర్ర మనోజ్ గౌడ్ ,కైరి అజయ్ గౌడ్ ,బుర్ర దీనెష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక

**సూర్య, తంగళ్లపల్లి**

తంగళ్ళపల్లి మండలం సారం పల్లి లోని ముదిరాజ్ సంఘం కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నామని కార్యవర్గ సభ్యులు తెలిపారు. అధ్యక్షుడిగా గుండి పర్ష రాములు, ఉపాధ్యక్షుడిగా చిలుకపెల్లి ఆకాశం, ప్రధాన కార్యదర్శిగా బరిగల రాజు, క్యాషియర్ గా కూనవేని వినోద్ కుమార్, కార్యదర్శిగా రాముల బాబును ఏకగ్రీవంగా ఎన్నుకున్నామన్నారు. నూతన కార్యవర్గానికి పలువురు శుభాకాంక్షలు తెలిపారు. ముదిరాజ్ సంఘం బలోపేతానికి తమ వరకు కృషి చేస్తామని నూతన కార్యవర్గం ఆమె ఇచ్చారు.



# ఏకలవ్య ఎరుకల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి లుగా దాసరి పోచయ్య. మొగిలి గంగాధర్.

**సూర్య జగిత్యాల**



జగిత్యాల మండలం మోతే ఏకలవ్య ఎరుకల సంఘం అధ్యక్షులుగా దాసరి ఎల్ఐసి పోచయ్య, ప్రధాన కార్యదర్శిగా మొగిలి గంగాధర్ లు ఎన్నికయ్యారు. ఆదివారం జరిగిన ఎన్నికలలో వీరితోపాటు గౌరవ అధక్షులుగా శ్రీరామ్ భగవంతం, సుల్తాన్ పోచయ్యలను ఎన్నుకున్నారు. కోశాధికారిగా లోకిని చంద్రమౌళి, ఉపాధ్యక్షులుగా శ్రీరామ్ రాజయ్య, సహాయ కార్యదర్శిగా తెనుగు ఎల్లయ్య, సహాయ కోశాధికారిగా దాసరి మీనయ్య, కార్యవర్గ సభ్యులుగా ఎడి లక్ష్మీకాంతం, దాసరి వెంకటేష్, తెనుగు చిన్న మల్లయ్య, దాసరి కిషన్, కండ్ల శ్రీనివాస్, చిర్రం చిన్న రాజం, ఒలుగుత్తుల రాజేశం, తెనుగు ఎల్లయ్యలు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సంఘం నూతన కార్యవర్గానికి పలువురు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

# ఏప్రిల్-1 నుంచి ఉపాధి హామీ పథకం పేరు మారుతుంది

## -కూలీలకు 125 రోజుల పనిదినాలు -40 శాతం నిధులు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించాలి

## -ఏం.జీ.ఎన్.ఆర్.ఈ.జీ.ఎస్ టు వి.బి.జీ.రాంజీ

**సూర్య, సెంటినరీ కాలనీ**

గ్రామీణ ప్రాంతాల్లో కూలీలకు పని కల్పించాలనే ఉద్దేశంతో తీసుకొని వచ్చిన మహాత్మా గాంధీ నేషనల్ రూరల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ స్కీం ( ఏంజిఎన్ఆర్ఈజివి) పథకం పేరు మరో 15 రోజులలో ఏప్రిల్-1 నుంచి మారనుంది. వికాస్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్ గార్ అండ్ అజ్వీక మిషన్(గ్రామీణ) పథకం-2025 గా(వి.బి.జీ, రాంజీ)గా పేరు మారనుంది. వికసిత భారత్ -- గ్రామీణ ఉపాధి మరియు జీవనోపాధి హామీ మిషన్ (గ్రామీణ)-2025 ద్వారా పాత ఏంజివిఎన్ఆర్ఈజిపి చట్టాన్ని భర్తీ చేస్తూ, గ్రామీణ ఉపాధిని వికాస్ భారత్-2047 దీర్ఘకాల లక్ష్యానికి అనుగుణంగా రూపొందించారు. ఈ కొత్త చట్టం గ్రామీణ ఉపాధి వ్యవస్థలో బాధ్యత, మౌలిక వసతుల అభివృద్ధి మరియు ఆదాయ భద్రతను మరింత బలపరుస్తుందన్నారు. వికసిత భారత్-2025 ద్వారా ఏంజివిఎన్ఆర్ స్థానంలో కొత్త చట్టపరమైన వ్యవస్థ అమల్లోకి వచ్చింది. గ్రామీణ కుటుంబాలకు కల్పించే ఉపాధి హామీని 100 రోజుల నుంచి 125 రోజులకు పెంచారు. వేతన ఉపాధిని స్థిరమైన గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధితో అనుసంధానం చేశారు. వికేసీట్ వికసిత భారత్ గ్రామ పంచాయత్ ప్లాన్స్ ద్వారా స్థానిక స్థాయిలో ప్రణాళికలు సిద్ధం చేసి, వాటిని జాతీయ స్థాయి అభివృద్ధి వ్యవస్థతో అనుసంధానం చేస్తారు. కేంద్ర ప్రాయోజిత పద్ధతిగా నిధుల పంపిణీ చేయడం ద్వారా పారదర్శకత, బాధ్యత మరియు కేంద్ర-రాష్ట్ర భాగస్వామ్యం మెరుగుపడుతుందన్నారు. దాదాపు రెండు దశాబ్దాలుగా గ్రామీణ ఉపాధి భారతదేశ సామాజిక భద్రతా వ్యవస్థలో ఒక ముఖ్య భాగంగా ఉంది. 2005లో అమలులోకి వచ్చిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం గ్రామీణ ప్రజలకు వేతన ఉపాధి కల్పించడం, గ్రామీణ ఆదాయాన్ని స్థిరపరచడం మరియు ప్రాథమిక మౌలిక వసతుల అభివృద్ధికి సహాయపడింది. కానీ కాలక్రమేణా గ్రామీణ భారతదేశంలో ఆర్థిక స్థితి, రవాణా, డిజిటల్ సదుపాయాలు మరియు జీవనోపాధి మార్గాలు విస్తరించడంతో ఉపాధి అవసరాలు కూడా మారాయి. ఈ నేపథ్యంలో భారత రాష్ట్రపతి దీనికి ఆమోదం ఇచ్చారు. దీని ద్వారా గ్రామీణ ఉపాధి విధానంలో ఒక పెద్ద మార్పు తీసుకువచ్చారు. ఈ కొత్త చట్టం ఏంజివిఎన్ఆర్ఈజివి కు సమగ్ర ప్రత్యామ్నాయంగా రూపుదిద్దుకుని, గ్రామీణ ఉపాధిని వికసిత్ భారత్- 2047 లక్ష్యంతో అనుసంధానం చేస్తుంది.ఈ చట్టం ప్రకారం ప్రతి ఆర్థిక సంవత్సరంలో గ్రామీణ కుటుంబాలకు 125 రోజుల వేతన ఉపాధి హామీ ఉంటుంది. కుటుంబంలోని పెద్ద సభ్యులు స్వచ్ఛందంగా అప్రశిక్షిత శారీరక పనులు చేయడానికి ముందుకు వస్తే వారికి ఈ ఉపాధి కల్పించబడుతుంది. ఇది పూర్వపు 100 రోజుల ఉపాధి హామీ కంటే ఎక్కువగా ఉండి గ్రామీణ కుటుంబాల ఆదాయ భద్రతను పెంచుతుంది. అలాగే వ్యవసాయ సీజన్ సమయంలో (విత్తనాలు వేసే మరియు పంట కోత సమయంలో) రైతులకు కార్మికుల కొరత రాకుండా ఉండేందుకు మొత్తం సంవత్సరంలో 60 రోజుల "పని లేకుండా ఉండే కాలం" కూడా ఉంచారు. మిగిలిన 305 రోజుల్లో కార్మికులకు 125 రోజుల ఉపాధి కల్పిస్తారు. పని చేసిన కార్మికులకు వేతనాలు ప్రతి వారం లేదా గరిష్టంగా రెండు వారాల లోపే చెల్లించాలి. ఉపాధి మరియు మౌలిక వసతుల అభివృద్ధి -- నాలుగు ప్రధాన రంగాలు గా ఉన్నాయి. గ్రామీణ ఉపాధి ద్వారా సృష్టించే పనులు నాలుగు ముఖ్య రంగాలపై దృష్టి పెడతాయి. నీటి భద్రత (నీటి సంబంధిత పనులు),ప్రధాన గ్రామీణ మౌలిక వసతులు, జీవనోపాధి సంబంధిత మౌలిక వసతులు అతివృష్టి, వాతావరణ మార్పుల ప్రభావాన్ని తగ్గించే ప్రత్యేక పనులు, ఈ పనుల ద్వారా ఏర్పడే అన్ని ఆస్తులను జాతీయ వ్యవస్థలో నమోదు చేస్తారు.

**ముప్పుతిప్పలు పెడుతున్న ఎన్.ఎం.ఎం.ఎస్ యాప్ :-**

పని స్థలాల వద్దకు ఉపాధి కూలీలు హాజరవుతారు. వారిని ఒక్కొక్కరిగా పని స్థలాల వద్ద నిల్చోబెట్టి నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టం(ఎన్ఎంఎంఎస్) యాప్ లో అనుసంధానం చేయాలి. ఇక ఇక్కడ అసలు కథ ప్రారంభమవుతుంది. ఎన్.ఏం.ఏం.ఎస్ యాప్ లో వీరి ముఖం, కండ్లు సరిగ్గా పడకపోవడంతో ప్రతి రోజు చాలా మంది వెనుకకు వెళ్లిపోతున్నారు. ఎన్.ఎం.ఎం.ఎస్ యాప్ ఆధార్, ఎన్.పి.సి.ఎల్, ఈజీఎస్ తో అనుసంధానం ఉండడంతో ఈ ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. ఈ యాప్ లో కానరాకపోతే ఆధార్ అప్డేట్ చేసుకోవడం లేదా ఈ-కెవైసి చేయించుకోవాలి. ఇలా కూడా ఇబ్బంది అయితే వైద్యుల ద్వారా సర్టిఫికెట్ పొందాలి. ఉదయం ఎంత మంది కూలీలు వచ్చిన ఒక్కొక్కరిని ఈ యాప్ లో ఫోటో క్యాప్చర్ చేయాలి. సాయంత్రం పది మందిని కలిసి గ్రూప్ గా క్యాప్చర్ చేయాలి. దీంతో ఫీల్డ్ అసిస్టెంట్ లపై భారీగా భారం పడుతుంది.

**అంతా ఆన్లైన్ లోనే పనుల గుర్తింపు:-**

ఉపాధి కూలీలకు పని కల్పించాలంటే ముందుగా ఆ పని స్థలంలో ఫీల్డ్ అసిస్టెంట్/ టెక్నికల్ అసిస్టెంట్ లు ఉక్త దార యాప్ లో అప్ లోడ్ చేయాలి. భువన్ శాటిలైట్ ద్వారా టిఏ, ఈసి, ఏపిఓ, ఎంపీడీవో, కలెక్టర్ లాగిన్ వరకు వెళుతుంది. వర్క్ మంజూరు అయిన తర్వాత తిరిగి సైట్ లోకేషన్ గుర్తింపు చేసి భువన్ యాప్ నుంచి ఈసీ లాగిన్ లోకి రాగ డిమాండ్ నోటీసు తర్వాత వర్క్ స్టార్ట్ చేయాలి. వర్క్ పూర్తయిన తర్వాత తిరిగి యాప్ లో అప్ లోడ్ చేయాలి.

# సింగరేణి బొగ్గు గనుల్లో సున్నా ప్రమాదాలే లక్ష్యం

**సూర్య-గోదావరిఖని**




సింగరేణి బొగ్గు గనుల్లో సున్నా ప్రమాదాల లక్ష్యాన్ని సాధించేందుకు భద్రతా చర్యలను కచ్చితంగా అమలు చేయాలని అధికారులు ఆదేశించారు. ఈ మేరకు ఆదివారం ఇక్కడి ఇల్లందు క్లబ్‌లో భూగర్భ గనులు, ఉపరితల గనులు, వివిధ విభాగాలకు చెందిన సూపర్‌వై జర్లకు ప్రత్యేక భద్రతా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రామగుండం ఏరియా- జీఎం డి.లలిత్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి జి.ఎం రెస్క్యూ కె.శ్రీనివాస్ రెడ్డి, ఏరియా సి.ఎం.ఓ.ఏ.ఐ అధ్యక్షుడు బి.మల్లేశం, ఏఐటీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రటరీ మడ్డి ఎల్లా గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా గనుల్లో ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై సూపర్‌వైజర్లకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా ఓపెన్‌కాస్ట్ గనుల్లో హాల్ రోడ్లపై భద్రతా చర్యలు, బ్లాస్టింగ్ ఆపరేషన్లలో జాగ్రత్తలు, డంపర్లు, గ్రేడర్లు, వోల్వోలు వంటి భారీ యంత్రాల కదలికల నియంత్రణ, విద్యుత్ మంటలు రాకుండా తీసుకోవాల్సిన చర్యలు వివరించారు. అలాగే భూగర్భ గనుల్లో పైకప్పు, సైడ్ ఫాల్స్ నివారణ, గనుల్లో వ్యక్తులు వస్తువులు పడిపోకుండా తీసుకోవాల్సిన చర్యలు, గని నిర్వహణలో పాటించాల్సిన భద్రతా ప్రమాణాల పై సూచనలు చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఎస్ఓటూ జీఎం కె.చంద్రశేఖర్, ఏరియా ఇంజనీర్ రామ్మోహన్, ఏజెంట్లు, మేనేజర్లు, డిప్యూటీ మేనేజర్లు, ఎన్విరాన్‌మెంట్ అధికారులు, ఆయా బొగ్గు గనుల మైనింగ్, ఎలక్ట్రికల్, మెకానికల్, సివిల్ విభాగాల సూపర్‌వైజర్లు, గ్రూప్ ఇంజనీర్లు, పిట్ ఇంజనీర్లు, గని భద్రతా అధికారులు, విద్యుత్ భద్రతా అధికారులు పాల్గొన్నారు.

## "బ్రాంజ్ మోడల్" సాధించిన రామడుగు "క్రీడాకారులు".
## "రాష్ట్ర స్థాయిలో" హ్యాండ్ బ్యాగ్ పోటీల్లో "ప్రతిభ".

**సూర్య రామడుగు**

తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో జరిగిన తెలంగాణ రాష్ట్ర స్థాయి 54వ సీనియర్ మెన్ ఇంటర్ డిస్ట్రిక్ట్ హ్యాండ్బాల్ టోర్నమెంట్ 2026 హైదరాబాద్ లోని చింతల్ బస్తీ లో ఈనెల 13 నుండి 15 వరకు నిర్వహించారు. ఈ పోటీలలోఉమ్మడి కరీంనగర్ జిల్లా రామడుగు మండల కేంద్రానికి చెందిన పదిమంది క్రీడాకారులు అత్యంత ప్రతిభ కనబరిచి ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు బ్రాంజ్ మెడల్ సాధించారు. ప్రతిభ కనబరిచిన ఈ క్రీడాకారులను మండల వాసులు ప్రత్యేకంగా అభినందించారు.

## కనపర్తిలో పారిశుద్ధ్య కార్మికులకు ఘన సన్మానం

**సూర్య, వీణవంక**

మండలంలోని కనపర్తి గ్రామంలో '99 రోజుల ప్రణాళిక' కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. గ్రామ శుభ్రత కోసం నిరంతరం శ్రమిస్తున్న పారిశుద్ధ్య కార్మికులను ఈ సందర్భంగా గ్రామ ప్రజాప్రతినిధులు, నాయకులు ఘనంగా సన్మానించారు. గ్రామ సర్పంచ్ మహాకాల ఉమ - శ్యాంసుందర్ రెడ్డి, ఉప సర్పంచ్ పర్లపెల్లి బొందయ్య, వార్డు సభ్యుడు పర్లపెల్లి తిరుపతి, మాజీ సర్పంచ్ కొల్లి ప్రకాష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుతున్న కార్మికుల సేవలను గుర్తించి వారిని శాలువాలతో సన్మానించారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు

**- సముద్రాలింగపూర్ లో ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించిన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్**

**సూర్య గంభీరావుపేట**




అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు అందుతాయని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ పేర్కొన్నారు. ఆదివారం గంభీరావుపేట మండలం సముద్రా లింగాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశానికి సంగీతం శ్రీనివాస్ హాజరై ప్రారంభించారు. ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు కొమిరిసేట్టి తిరుపతి , మండల కాంగ్రెస్ అధ్యక్షుడు హమీద్ ,బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు, రాచర్ల బొప్పాపూర్ ఏఎం సి చైర్మన్ సావేరా బేగం, ఎల్లారెడ్డిపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నరసయ్య నాయకులు రామచంద్రారెడ్డి సూరదేవరాజ్ గౌస్ పరుశరాములు లక్ష్మారెడ్డి బాల్ రెడ్డి శ్రీనివాస్ వేణుగోపాల్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు పునాది పనులు ప్రారంభం

**- నిరుపేదలకు ఇళ్లు మంజూరు చేస్తున్నాం**
**- కార్పొరేటర్ మారెల్లి సుశీల రాజిరెడ్డి**

**సూర్య యైటింక్లయిన్ కాలనీ**



రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఆదేశానుసారం అదివారం 19వ డివిజన్‌లో నసరపు కనకలక్ష్మి మంజూరైన ఇందిరమ్మ ఇల్లు పునాది పనులను ముగ్గు పోసి ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని 19వ డివిజన్ కార్పొరేటర్ మారెల్లి సుశీల రాజిరెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మారెల్లి సుశీల రాజిరెడ్డి మాట్లాడుతూ డివిజన్‌లో ఇల్లు లేని నిరుపేదలను గుర్తించి వారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు జరిగేలా కృషి చేస్తున్నామని తెలిపారు. ఎలాంటి తారతమ్యాలు లేకుండా నిజంగా ఇల్లు లేని వారికి ఇల్లు మంజూరు కావడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు మార్కా రాజు, యూత్ ప్రెసిడెంట్ పూజారి రాకేష్, 8వ కాలనీ సోషల్ మీడియా ఇంచార్జ్ మేకల అజయ్, బొల్లం రాజు, గాజుల కనకయ్య, సదుల శ్రీనివాస్, సదుల అరుణ్, నాగరాజు, అంజి, విజయ్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బెహన్ కుమారి మాయావతి ని ప్రధానిగా చేయడమే మాన్యవర్ కాన్షిరాం కి మనమిచ్చే ఘన నివాళి....

**సూర్య బోయినపల్లి**



మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా బహుజన రాజ్యాధికార ప్రదాత బహుజన సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు మాన్యవర్ కాన్షిరాం జయంతి . మాంకాళి తిరుపతి బహుజన్ సమాజ్ పార్టీ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ బోయినపల్లి లో మండల అధ్యక్షులు ఉల్లేందుల అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో బహుజన రాజ్యాధికార ప్రధాత బహుజన్ సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు మాన్యవర్ కాన్షిరాం 92వ జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాంకాళి తిరుపతి హాజరై ఆయన మాట్లాడుతూ రానున్న రోజులలో కాన్షిరామ్ ఆశయాలను సాధించడానికి మనమందరం కలిసికట్టుగా పని చేయాలని ఆయన కోరారు.. అదేవిధంగా రానున్న ఎన్నికల్లో బెహన్ కుమారి మాయావతి ని ప్రధానిగా చేయడమే మనం కాన్షిరాం కి ఇచ్చే ఘనమైన నివాళిగా ఆయన అభివర్ణించారు ఈ కార్యక్రమం లో బిఎస్పీ నాయకులు పెగ్గెర్ల మహేందర్ బొడ్డు రాజలింగం అలవాల అజయ్ దాసరి జగన్ పెగ్గెర్ల శ్రీకాంత్ సుధాకర్ రవి తేజ్ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా సాగిన శ్రీ గట్టు మల్లికార్జున స్వామి జాతర

**సూర్య, ఇల్లందకుంట**

రాచపల్లి-మల్లన్నపల్లి గ్రామాలలో కొలువైన స్వయంభు శ్రీ గట్టు మల్లికార్జున స్వామి జాతరను ఆదివారం మల్లన్నపల్లె గ్రామ సర్పంచ్ పసునూటి శ్రీనివాస్, రాచపల్లి గ్రామ సర్పంచ్ బూస అశోక్ యాదవ్, ఒగ్గు పూజారుల ఆధ్వర్యంలో, దాతల ఆర్థిక సహాయంతో అత్యంత వైభవంగా సాగింది. ఉదయం స్వామివారికి రుద్రాభిషేకం, అలంకరణతో జాతర ప్రారంభించబడింది. అనంతరం ఒగ్గు పూజారులు స్వామి వార్లకు పెద్ద పట్నం వేసి ఒగ్గు కథతో స్వామి





వారి వైభవాన్ని భక్తులకు వివరించారు. మధ్యాహ్నం మూడు గంటలకు వైభవంగా కళ్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తిలకించడానికి రాచపల్లి మల్లన్నపల్లి గ్రామ భక్తులతో పాటు చుట్టుపక్క గ్రామాల నుండి భక్తులు తరలివచ్చారు. మధ్యాహ్న సమయంలో అరెల్లి మహేష్ గౌడ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం అగ్నిగుండాలతో జాతర ముగిసింది. స్వామి వారి పెద్దపట్నం దాతలుగా వేముల అనిల్ రెడ్డి ప్రవళికలు వ్యవహరించగ, పుస్తె మట్టే దాతలు వేముల సంజీవరెడ్డి, భాషింగాలు పసునూటి రాములు, నీటి వసతి అరెల్లి రమేష్ గౌడ్, అగ్ని గుండాలకు ఏనుగు మల్లారెడ్డిలు దాతలుగా వ్యవహరించి తమ భక్తిని చాటుకున్నారు. కోరిన కోరికలు తీర్చే శ్రీ గట్టు మల్లికార్జున స్వామి జాతరలో స్వామివారి కల్యాణాన్ని తిలకించడానికి రాచపల్లి- మల్లన్నపల్లి గ్రామాల భక్తులతో పాటు చుట్టుపక్క గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## విద్యుత్ అంతరాయాల నివారణకు ఎమర్జెన్సీ రీస్టోరేషన్ టీమ్ వాహనాలు

**- ఎస్ఈ వి గంగాధర్**

**సూర్య, కరీంనగర్**

ప్రకృతి విపత్తులైన భారీ వర్షాలు, ఈదురు గాలులు, సాంకేతిక కారణాల వల్ల విద్యుత్ సరఫరాలో ఏర్పడే అంతరాయాలను తగ్గించి వినియోగదారులకు త్వరితగతిన సేవలు అందించేందుకు కరీంనగర్ సర్కిల్ పరిధిలో ప్రత్యేక చర్యలు చేపట్టామని వి గంగాధర్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ తెలిపారు. ఈ మేరకు సర్కిల్ పరిధిలో నాలుగు ERT (Emergency Restoration Team – ఎమర్జెన్సీ రీస్టోరేషన్ టీమ్) వాహనాలను, టీం ను కూడా వినియోగిస్తున్నామని వెల్లడించారు.అదేవిధంగా సబ్‌డివిజన్ స్థాయిలో ఒక్కో వాహనాలను సిద్ధంగా ఉంచి అత్యవసర పరిస్థితుల్లో వినియోగిస్తున్నామని పేర్కొన్నారు. ఈ వాహనాల్లో విద్యుత్ లైన్ల మరమ్మత్తులకు అవసరమైన కండక్టర్లు, ఇన్సులేటర్లు, కేబుల్స్, టూల్స్ తదితర మెటీరియల్ ముందుగానే అందుబాటు లో ఏర్పాటు చేసుకొని,వాహనాలకు GPRS (Global Positioning / Tracking System) ఏర్పాటు చేయడంతో సమస్య ఏర్పడిన ప్రాంతానికి బృందాన్ని వెంటనే పంపించి వేగంగా సమస్యను పరిష్కరిస్తున్నామనిఎస్ ఈ



వివరించారు. ఈ ఎమర్జెన్సీ రీస్టోరేషన్ టీమ్ వాహనాల ద్వారా హఠాత్తుగా సంభవించే సమస్యలను పరిష్కరించడంలోఎంతగానో దోహదపడుతూన్నాయని చెప్పారు. ఈఆర్టీ వాహనాలపై 1912 అని టోల్ ఫ్రీ నంబర్ ముద్రించి కూడా ఉంటుందని, ఎటువంటి సమస్యలకైనా 1912 నంబర్ లో సంప్రదించాలి అని కోరారు. 24/7 ఈ టోల్ ఫ్రీ నంబర్ పనిచేస్తుందని వివరించారు. విద్యుత్ అంతరాయాలను తగ్గించి వినియోగదారులకు మెరుగైన నాణ్యమైన సేవలు అందించడంలో సంస్థ మరింత సమర్థవంతంగా పనిచేస్తోందని ఎస్ఈ వెల్లడించారు.

### 16 వ తేదీన నిర్వహించే మహా ధర్నాను విజయవంతం చేయాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**



కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలని నిర్ణయించిన నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 16వ తేదీన నిర్వహించనున్న మహా ధర్నాను విజయవంతం చేయాలని సింగరేణి కాలరీస్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టీయు) ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న పిలుపునిచ్చారు. సింగరేణి కాలరీస్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టీయు) ఆధ్వర్యంలో ఆర్జీ-3 డివిజన్‌లో ఈ నెల 16వ తేదీన జరగనున్న మహా ధర్నాకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడులను తీసుకు వచ్చిందని తెలిపారు. ఈ లేబర్ కోడులను ఏప్రిల్ 1 నుంచి అమలు చేయాలని గెజిట్ విడుదల చేసినట్లు ఆయన పేర్కొన్నారు. నాలుగు లేబర్ కోడులకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా జరిగిన సమ్మెలో సింగరేణి కార్మికులు పాల్గొని తీవ్ర నిరసన వ్యక్తం చేయాలన్నారు. ఈ లేబర్ కోడ్ లు కార్మికులకు తీవ్ర నష్టాన్ని కలిగించే విధంగా ఉన్నాయని, పార్లమెంట్‌లో సమగ్ర చర్చలు జరపకుండా, కార్మిక సంఘాలతో సంప్రదింపులు చేయకుండా, రాష్ట్ర ప్రభుత్వాలకు తగిన అవకాశం ఇవ్వకుండా కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా అమలు చేయాలని నిర్ణయించిందని విమర్శించారు. ఇది కార్పొరేట్ సంస్థలను సంతృప్తి పరచడానికే తీసుకున్న నిర్ణయమని ఆరోపించారు.దేశంలోని కార్మిక వర్గాన్ని పెట్టుబడిదారులకు కట్టుబానిసలుగా మార్చే ఈ నాలుగు లేబర్ కోడులను సింగరేణిలో అమలు చేయవద్దని ఆయన డిమాండ్ చేశారు. ఈ విషయాన్ని ప్రభుత్వానికి తెలియజేయాలని సింగరేణి యాజమాన్యాన్ని కూడా కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

### వేసవి దాహం తీర్చేందుకు చలివేంద్రాలు

**- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాళ్ల హరీష్ రెడ్డి**

**సూర్య-గోదావరిఖని**

వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని బాటసారులు, వాహనదారుల దాహార్తిని తీర్చేందుకు వీహెచ్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రాలను ఏర్పాటు చేసినట్లు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, ఆ ఫౌండేషన్ వ్యవస్థాపకులు వ్యాళ్ల హరీష్ రెడ్డి తెలిపారు. ఆదివారం రామగుండం నియోజకవర్గ పరిధిలోని బి-పవర్ హౌస్, గోదావరిఖని ప్రధాన చౌరస్తా, యైటింక్లయిన్ కాలనీలలో చలివేంద్రాలను హరీష్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో తీవ్ర ఎండల వల్ల ప్రజలు ఇబ్బందులు పడకుండా చల్లటి త్రాగునీరు అందించాలనే ఉద్దేశంతో ఈ చలివేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బాటసారులు, వాహనదారులు, వృద్ధులు ఈ చలివేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి జాహిద్ పాషా, యువజన విభాగ అధికార ప్రతినిధి బూరుగు వంశీకృష్ణ, సీనియర్ నాయకులు కదమల్ల శ్రీహరి, రొడ్డ సంపత్, ఎమ్మార్పీఎస్ నాయకులు కన్నూరి ధర్మేందర్, పల్లె బాపు, కాసిపేట సదానందం, వడ్లూరి శ్రీను, మార్వల్లి శ్రీను, బీఆర్ఎస్ యువ నాయకులు పోయిల రవి, అనిల్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



### మున్నూరుకాపు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఉగాది వేడుకలు

**సూర్య, యైటింక్లయిన్ కాలనీ**

పరాభవ నామ సంవత్సర ఉగాది మహోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు యైటింక్లయిన్ కాలనీ మున్నూరుకాపు సంక్షేమ సంఘం బాధ్యులు తెలిపారు. ఆదివారం స్థానిక ప్రెస్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఉత్సవాల వివరాలను వెల్లడించారు. మున్నూ రుకాపు కులబంధువులను సంఘటితం చేసి సంఘ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం ముఖ్య ఉద్దేశంగా తెలుగు నూతన సంవత్సరం ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ఈ వేడుకలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కృష్ణవేణి టాలెంట్ స్కూల్ వేదికగా సాయంత్రం 5 గంటలకు కార్యక్రమాలు ప్రారంభమవుతాయని తెలిపారు. ఈ వేడుకల్లో అతిథుల ఆహ్వానం, సన్మా నం, సాంస్కృతిక కార్యక్రమాలు, పంచాంగ శ్రవణం వంటి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా డాన్స్, పాటలు, నాటికల్లో పాల్గొనాలనుకునే చిన్నారులు, మహిళ లు, యువతి యువకులు ఉగాది ఉత్సవాల బాధ్యులు పుప్పాల లత, రాపెల్లి కుమార్‌లను సంప్రదించి తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచిం చారు. అనంతరం ఉగాది ఉత్సవాల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ విలేకరుల సమావేశంలో సంఘం బాధ్యులు ఆకుల శశికుమార్, శనిగరం తిరుపతి, బద్రి దేవేందర్, కాశెట్టి వెంకటేశం, నీలం రవి, కటకం సతీష్, బుద్దార్తి బాపు, పుప్పాల లత, తొగరి ప్రవీణ్, దాంసాని సూర్య ప్రకాష్, రాపెల్లి కుమార్, తోట మల్లయ్య, ప్రభాకర్, పైడాకుల సామోదర్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ గట్టు మల్లికార్జున స్వామి జాతరలో ప్రణవ్ బాబు

**సూర్య, ఇల్లందకుంట**



రాచపల్లి-మల్లన్న పల్లి గ్రామాలలో స్వయంభుగా వెలసిన శ్రీ గట్టు మల్లికార్జున స్వామి జాతరకు హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రణవ్ బాబు ముఖ్య అతిథిగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి కళ్యాణాన్ని తిలకించి తీర్థప్రసాదాలను స్వీకరించారు. అనంతరం ప్రణవ్ బాబు మాట్లాడుతూ శ్రీగట్టు మల్లికార్జున స్వామి ఆలయ అభివృద్ధికి తన సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని అన్నారు. అలాగే స్వామివారి దేవాలయానికి వచ్చే మార్గానికి సిసి రోడ్డు ఏర్పాటు చేపిస్తానని హామీ ఇచ్చారు. అంతేకాకుండా భక్తులకు ఇబ్బంది కలగకుండా స్వామివారి సన్నిధి చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణాన్ని చేపట్టి ఆవరణలో భక్తులు కూర్చోవడానికి వీలుగా సిమెంట్ ఫ్లోరింగ్ పనులకు సహకారం అందిస్తానన్నారు. ముఖ్యంగా తాగునీటి వసతి ఏర్పాట్లను చేయాలని సూచించారు. శ్రీ గట్టు మల్లికార్జున స్వామి ఆలయ అభివృద్ధి బాధ్యత నాదేనని రెండు గ్రామాల ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రణవ్ బాబుతో పాటు మల్లన్నపల్లి గ్రామ సర్పంచ్ పసునూటి శ్రీనివాస్, రెండు గ్రామాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భక్తులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులను సన్మానించిన సర్పంచ్

**- సిబ్బందికి దుస్తులను పంపిణీ చేసిన పాలకవర్గం**

**సూర్య, రామడుగు**



రామడుగు మండలం దత్తోజిపల్లి గ్రామంలో ఆదివారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గ్రామ సర్పంచి గంట్ల అంజలి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులను పంపిణీ చేసి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం వైద్య పరీక్షలు నిర్వహించి సేఫ్టీ కిట్లులను కార్మికులకు అందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గంట్ల అంజలి మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం 99 రోజుల పాటు కొనసాగుతుందని అన్నారు. గ్రామ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ సహకారం అందించాలని గ్రామస్తులను కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గంట్ల అంజలి రవీందర్ రెడ్డి పాలకవర్గ సభ్యులు గ్రామస్తులు మహిళలు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ ప్లానెట్ కిడ్స్ "వండర్ ఫెయిర్" వేడుకలు

**సూర్య, కరీంనగర్**



కరీంనగర్ వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ ట్రైనీ టాట్స్ ప్రాంగణంలో అల్ఫోర్స్ ప్లానెట్ కిడ్స్ పాఠశాల వార్షికోత్సవం "వండర్ ఫెయిర్" పేరుతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హెచ్ఓడి కెమ్స్ డాక్టర్ రమ్య ముఖ్య అతిథిగా హాజరై, అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డితో కలిసి విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నారులకు ఆడుతూ పాడుతూ ఒత్తిడి లేకుండా విద్య అందించడం ముఖ్యమని తెలిపారు. ప్రాథమిక దశ నుంచే విద్యార్థుల్లో నైతిక విలువలు, ఆత్మవిశ్వాసం పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. వేడుకల్లో విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, గేయాలు ఆకట్టుకున్నాయి. అలాగే వివిధ పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యా యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

